
ప్రతి ఎకరాకు సాగునీరందేలా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి



16లో.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని నీటి పారుదల ప్రాజెక్టులు, సరఫరాల విభాగంపై సమీక్ష


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 2, డిసెంబర్ 2024 16 పేజీలు


## కరీంనగర్ సాక్షిగా

**చట్టసభల్లో పట్టభద్రుల గొంతుకనవుత**

**పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించండి**

**ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**





# మీకోసమే నా జీవితం

కరీంనగర్, ప్రభాతవార్త: తనకు ఒక్క అవకాశం ఇస్తే, అన్ని వర్గాల తరఫున చట్టసభలో ప్రశ్నించే గొంతుకనవుతానని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.. సమస్యలపై పోరాడే వ్యక్తులకే పట్టభద్రుల ఎన్నికల్లో పట్టం కట్టాలన్నారు... మీరే నా ధైర్యం, నన్ను కన్న కరీంనగర్ నేల తల్లి సాక్షిగా చెప్పుతున్నాను,మీ కోసమే ఇక తన జీవితమన్నారు.. ఆదివారం కరీంనగర్ లో అల్ఫోర్స్ జెన్ నెక్స్ మైదానం నుంచి కోర్టు చౌరస్తా , క్లాక్ టవర్ , కమాన్, బస్టాండ్, గీతాభవన్, మంకమ్మ తోట, రాంనగర్ మీదుగా యస్ఆర్ఆర్ కళాశాల మైదానం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

2 లో..



# యూజీసీ గుర్తింపు లేని డిగ్రీలకు ఉద్యోగాలు

**చోద్యం చూస్తున్న జిల్లా విద్యాధికారులు**

**న్యాయం కావాలంటూ హిందీ పండిట్ నిరుద్యోగుల నిరీక్ష**

**నిరుద్యోగులు తిరుగని ఆఫీసు లేదు. కలవని అధికారులు లేరు.**

సిరిసిల్ల ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన నూతన ఉపాధ్యాయ నియామకాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా హిందీ ఉపాధ్యాయులను 8 మందినీ నియమించింది.వీరి ధ్రువపత్రాలు సరిగా లేకున్నా ఉద్యోగాలు చేస్తున్నారంటూ నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. డీఎస్సీ 2024 ఫలితాలు వెలువడిన తర్వాత 1:3 నిష్పత్తిలో అర్హత సాధించిన వారి సర్టిఫికెట్స్ జిల్లా స్థాయిలో పరిశీలించారు.అదే సమయంలో నూతనంగా నియామకం కాబడిన కొంతమంది ఉద్యోగులు విద్యార్హతలకు సంబంధించి అనుమానాలు వ్యక్తం అయ్యాయి.హిందీ పండిట్ అభ్యర్థులకు అర్హత లేకపోయినా వారిని ఎందుకు ఎంపిక చేస్తున్నారని విషయాన్ని అర్హత గల నిరుద్యోగ బాధితులు రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు.

2 లో..



# తెలంగాణలో భారీ ఎన్‌కౌంటర్..






హుజురాబాద్ , ప్రభాతవార్త: నాడు ఉత్తర తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల మన్ననలతో, ఎంతో ఎత్తుకు ఎదిగిపోయిన మావోయిస్టు పార్టీ 2004 చర్చల అనంతరం, పాలక ప్రభుత్వాలు నాటి నుండి నేటి వరకు ఉక్కుపాదంతో అనిచివేస్తూ వస్తున్నాయి. తెలంగాణలో రక్షణ లేకపోవడంతో, చత్తీస్‌ఘడ్ రాష్ట్రం అంబుజ్‌మడ్‌లో ఇంతకాలం దండకారణ్యం, గుట్టలు, కొండలు, లోయలు రక్షణగా నిలవడంతో, వారి కార్యకలాపాలు కొనసాగాయి.

2 లో..

**రాష్ట్ర కమిటీ సభ్యునితో పాటు ఏరియా కమిటీ కమాండర్, ఏడుగురు నక్సల్స్ మృతి..**

**రెండు ఎకె 47గన్‌లతో పాటు, ఎస్ఎల్ఆర్ ఆయుధాలు స్వాధీనం..**

# కరీంనగర్ సాక్షిగా మీకోసమే నా జీవితం





### మొదటి పేజి తరువాయి..

అనంతరం కరీంనగర్ నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.. స్వామి వివేకానంద, భగత్ సింగ్ స్ఫూర్తితో, డా బి ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావుతులే, సావిత్రిబాయిపులే ఆశయసాధనకై, నా ప్రయాణం అంటూ ప్రారంభించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ... పట్టభద్రులంటే ఎవరికీ పట్టని ఓటర్లుగా, భద్రత లేని వ్యక్తులుగా తయారయ్యారన్నారు.. కనీసం సాధారణ ఓటరుకు ఉన్న గౌరవం కూడా ఈ ప్రభుత్వాలు, పార్టీలు పట్టభద్రులకు ఇవ్వడం లేదన్నారు..దానికి కారణం పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతు పటిష్టమైంది కాకపోవడమన్నారు.పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న వాళ్ళు ఎమ్మెల్సీ గా ఉండకపోవడమని చెప్పారు.పట్టభద్రుల ఎన్నికల పేరిట అభ్యర్థులు కనీస ఎజెండాను కూడా ప్రకటించకపోవడం దురదృష్టకరమన్నారు.. పట్టభద్రుల ఓట్లను అడిగే చాలమంది అభ్యర్థులకు పట్టభద్రులను తయారు చేసిన అనుభవం, వారికి ఉపాధి కల్పించే ముందుచూపు లేకపోవడం దౌర్భగ్యమన్నారు..

### విద్యావేత్తగా రాణించాను :

అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా నేను ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశానన్నారు.. ఎంతో మంది పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించానని, వారి బాధలు విన్నాను, వారి సమస్యలు అర్థం చేసుకునాన్ననీ అన్నారు. కానీ ఇది సరిపోదు, నావరకు చేరుకోలేని వారు, నేను ఒక విద్యాసంస్థల యజమానిగా చేయలేని అనేక పరిష్కారాలు రాజకీయం ద్వారానే పరిష్కరించబడతాయనీ అర్థం అయిందన్నారు. ఈ సమస్యలకు సాధ్యమయ్యే మార్గమే పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రతినిధిగా శాసనమండలిలో అడుగుపెట్టి పట్టభద్రుల గొంతుకను వినిపించాలని నిర్ణయించుకున్నానని స్పష్టం చేశారు... అందుకే ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ఆదిలాబాద్మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అందరి ఆశీర్వాదంతో పోటీ చేస్తున్నానని చెప్పారు.తెలంగాణ విద్యారంగ చరిత్రలో కరీంనగర్ ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలలో భోధన ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు... విద్యా అంటే ఒక మార్కులే కాదు పిల్లలకు చక్కని క్రమశిక్షణ, విలువలతో కూడిన చదువుతో పాటు క్రీడల్లో కూడా అగ్రస్థానంలో రాణించేటట్లు చేసినటువంటి అనుభవం తనకు ఉందన్నారు. ఈ అనుభవంతోటే రాబోయే రోజుల్లో నిరుద్యోగ సమస్యలను పరిష్కరించగలనని విశ్వాసం ఉందన్నారు... అల్ఫోర్స్ విద్యాసంస్థలో చదివిన విద్యార్థులు వివిధ దేశాలల్లో, రాష్ట్రాలలో ఉన్నత హెదాలలో స్థిరపడడం ఒక విద్యాసంస్థల యజమానిగా చాల గర్వంకారణం అని తెలిపారు..

### పట్టభద్రుల సమస్యలు విన్నాను:

గత 3 నెలల నుండి ఎమ్మెల్సీ సెగ్మెంట్ పరిధిలో ఉన్నా 42 అసెంబ్లీ నియోజక వర్గాలు పర్యటించడం జరిగిందన్నారు.. ఈ క్రమంలో వేలాదిమంది విద్యావంతులను, నిరుద్యోగ యువతను, వివిధ రంగాలలో పనిచేస్తున్నా ప్రైవెట్, ప్రభుత్వ ఉద్యోగులను కలవడం జరిగిందనమ్మరు.. వాళ్ళు అనేక సమస్యలు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.సమస్యలను మాత్రమే చెప్పడం కాదు గత పాలకులు చేసిన మోసాలను కూడా చెప్పడం జరిగిందన్నారు.. సమస్యలను చెప్పడమే కాకుండా మీతో మేము ఉన్నామంటూ “విఎన్ ఆర్ టీమ్” ద్వారా లక్షాలాది మంది పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకొని సంపూర్ణమైన మద్ధతూ తెలజేయడం జరిగిందన్నారు..ఇది సాధించిన తొలివిజయమన్నారు.. అత్యధిక ఎన్రోల్మెంట్స్ తో కరీంనగర్ అగ్రస్థానంలో నిలిపిన పట్టభద్రులందరికి నా అభినందనలు అని చెప్పారు. విఎన్ ఆర్ టీమ్ ద్వారా మొదటి దశలో దాదాపు 2 లక్షల పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయించడం జరిగిందన్నారు. సహకరించిన ప్రతిఒక్కరికి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని చెప్పారు..మీపై నమ్మకంతోనే ఎమ్మెల్సీగా పోటీ చేయడానికి మీ ముందుకు వస్తున్నానని అన్నారు.. ఎందుకంటే గత 34 సంవత్సరాల నుండి మీ అందరిలో ఒక్కడిగా ఉంటూ మీ అందరి ఆశీర్వాదంతో కరీంనగర్ లోని ప్రతి కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరించాలని కోరుతు న్నానని చెప్పారు.. అలాగే కొన్ని రోజులుగా చేస్తున్న పర్యటనలో ఎన్నో సమస్యలు. అభ్యర్థనలు విన్నాను, చూశానన్నారు.

### హామీ ఇస్తున్నా:

ముఖ్యంగా గత 10 సంవత్సరాల్లో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు.. ఉత్తర తెలంగాణలో ఉన్న శాతావాహన, తెలంగాణ యూనివర్సిటీలను ఉస్మానియా యూనివర్సిటికి దీటుగా అభివృద్ధి చేయడంలో కృషిచేస్తానని తెలిపారు.. ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్నా వారందరికి హెల్త్ కార్డు సదుపాయం కల్పించడంలో పూర్తిగా సహకారం అందిస్తానని చెప్పారు.యూనివర్సిటిలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆదిలాబాద్లో ప్రత్యేక యూనివర్సిటి లేని కారణంగా విద్యార్థులు, విద్యాసంస్థలు అనేక సమస్యలు ఎదురుకుంటూన్నారని, అక్కడ యూనివర్సిటి ఏర్పాటు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.. జెన్టియు కొండగట్టుకు యూనివర్సిటి హెదా కల్పించడంలో కృషిచేస్తానన్నారు.. రెసిడెన్షియల్, గురుకుల ,మోడల్ స్కూల్ అధ్యాపకులకు 010 పద్దు ద్వారా వేతనాల చెల్లింపుకోసం కృషిచేస్తానని స్పష్టం చేశారు.. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న 4డిఎ లు ఇప్పించెందుకు కృషిచేస్తానని తెలిపారు. 317 జీవో ద్వారా ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.. వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలి చేయించెందుకు కృషి చేస్తానన్నారు.. ఫీజు రియింబర్స్మెంట్ సకాలంలో విడుదల కొరకు నావంతు కృషిచేస్తానని తెలిపారు. పోటి పరీక్షలకు సిద్దమోతున్న నిరుద్యోగ యువత కోసం ఉచిత యాప్ ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.. లైబ్రరీలకు సొంతభవనాలు, వాటి డిజిటలైజేషన్ ఏర్పాటుకు కృషిచేస్తానన్నారు.. లైబ్రరీలలో చదువుకుంటున్న నిరుద్యోగ యువతకు భోజన వసతితో పాటు మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు 24గంటలు లైబ్రరీ అందుబాటులో ఉంచుతూ,అందుకోసం ముగ్గురు గ్రంథాలయ నిర్వహకులను నియమించడం కోసం కృషిచేస్తానన్నారు.. కస్తూరిబా గాంధీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడం కోసం కృషిచేస్తానని చెప్పారు. 2వ తేది నుండి కరీంనగర్లో ఉచిత టెట్ కోచింగ్ ఇప్పించడం జరుగుతుందన్నారు.. రెసిడెన్షియల్ పాఠాశాలలో వార్డెన్ల నియమాకం కోసం కృషి చేస్తానని చెప్పారు.. కాంట్రాక్టు ఉద్యోగులకు ఒక నిర్దిష్టమైన వేతనాన్ని అమలు చేయుట కొరకు కృషిచేస్తాననీ అన్నారు.. ఎలాంటి స్వార్థం లేకుండా 35 సంవత్సరాల నుండి ఎంతో మందికి అనేక వ్యవస్థలకు, సంస్థలకు వివిధ రూపాలలో సహాయ సహకార అందించానన్నారు.. మూడు దశాబ్దాలుగా మీలో ఒక్కడిగా ఉన్నానన్నారు.. ఇంకో మూడు దశాబ్ధాలు కూడా రాజకీయాలకు అతీతంగా మీ కష్టాసుఖాలలో తోడు ఉండేవాడిని తానే అని తెలిపారు..

# తెలంగాణలో భారీ ఎన్కౌంటర్..

అక్కడ ఆపరేషన్ కగార్ పేరుతో పోలీస్ భద్రత బలగాలు దండకారణ్యాన్ని జల్లెడ పడుతుండడంతో, ఎదురుకాల్పుల్లో ఇప్పటికి రెండు వందల మందికిపైగా అగ్రనేతలతో పాటు అనేక మంది హతమయ్యారు. దీనితో మావోయిస్టు పార్టీ చెట్టు కొకరు, పుట్ట కొకరుగా, అడవి బాట నుండి మైదాన ప్రాంతాల వైపు అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావించిన తర్వాత కేసిఆర్ పది సంవత్సరాల పాలనలో మావోయిస్టు పార్టీకి నష్టమే జరిగిందని చెప్పవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్లో అధికారంలోకి వచ్చాక మావోయిస్టులకు కొంచెం వేసులుబాటు ఉంటుందనుకున్న తరుణంలో యడాది కాలంలో రెండు భారీ ఎన్కౌంటర్లలో మావోయిస్టు పార్టీకి ఇప్పుడు కోలుకోలేని దెబ్బ తగిలింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మొలుగు జిల్లా ఏటూరు నాగారం చెల్పాక-ఐలాపూర్ అటవి ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున గ్రే హౌండ్స్ బలగాలు, యాంటీ నక్సల్స్ మావోయిస్టు పోలీస్ బలగాలు జరిగిన భారీ ఎన్కౌంటర్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందగా, వారిలో మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్సం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న తెలంగాణ ఇల్లందు-నర్సంపేట కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఏ గోలపు మల్లయ్య అలియాస్ మధు, ఏటురు నాగారం, మహాదేవ్పూర్ ఏరియా కమిటీ కార్యదర్శి, ఇద్దరు అగ్రనేతలు ఈ ఎన్కౌంటర్లో మృతి చెందగా, వీరితో పాటు ముస్సాకి దేవాల్ అలియాస్ కరుణాకర్ ఎసిఎం, ముస్సాకి జమున ఎసిఎం, జైసింగ్ పార్టీ సభ్యుడు, కామేష్ పార్టీ సభ్యుడు ఏడుగురు మావోయిస్టులు ఎన్కౌంటర్లో మృతి చెందినట్లు పోలీస్ అదికారులు పేర్కొన్నారు. 24వ పిఎల్జిఎ వార్సోతవాలు డిసెంబర్ 2వ తేది నుండి 8వ తేది వరకు ఘనంగా జరుపుకోవాలని మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ డివిజన్ కమిటీలు ఇప్పటికే నెల రోజులుగా ప్రకటనలు విడుదల చేసాయి. పిఎల్జిఎ వారోత్సవాల సందర్భంగా మొలుగు జిల్లా పరిసర దండకారణ్య ప్రాంతానికి మావోయిస్టు బలగాలు వచ్చినట్లు పక్కా సమాచారం తెలుసుకున్న పోలీస్ స్పెషల్ పార్టీ బలగాలు వ్యూహాత్మకంగా వ్యవహరించి, వారిని చుట్టుముట్టి, ఎదురుకాల్పుల్లో అంతమొందించినట్లు తెలుస్తుంది. ఈ ఎన్కౌంటర్లో పలువురు మావోయిస్టులు గాయాలపాలై తప్పించుకుని పోయినట్లు తాజా సమాచారం. రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్సం మంగు, ఏగోలపు మల్లయ్యలు ఎన్కౌంటర్లు మృతి చెందడం మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టం అని చెప్పవచ్చు. మృతి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యుడు భద్రుపై ప్రభుత్వం ఇప్పటికే 20లక్షల రివార్డు ప్రకటించింది. భద్రు చత్తీస్ఘడ్ రాష్టంలోని గుత్తికోయ సామాజిక వర్గానికి చెందిన భద్రు స్వస్థలం బీజాపూర్ జిల్లా చరమంగి, ఎగోలపు మల్లయ్య స్వస్థలం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామం, ముస్సాకి దేవాల్ స్వస్థలం బీజాపూర్ జిల్లా ఉసూర్, మిగతా నలుగురు మావోయిస్టులు సభ్యులు చత్తీస్ఘడ్ రాష్టాకి చెందిన వారుగా పేర్కొంటున్నాయి. మృతి చెందిన ఏడుగురు మావోయిస్టులలో 35 ఏళ్ల వయస్సులోపు వాళ్లు ఇద్దరు, 24 వయస్సుల వారు ఐదుగురు ఉండడం పోలీసు వర్గాలను కలవరపెడుతుంది. గడిచిన 14 ఏళ్లలో వరంగల్ పాత జిల్లా పరిధిలో ఇంత పెద్ద ఎన్కౌంటర్ జరగడం ఇదే ప్రథమం అంటున్నారు. పది రోజులు క్రితం ఒకే కుటంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పోలీసులకు ఇన్ఫార్మర్గా వ్యవహరిస్తున్నారని, మొలుగు జిల్లా వెంకటపూరం వాజేడు పెనుగోలు కాలనీలో పేరురు పంచాయితీ కార్యదర్శి ఉయికా రమేష్, ఆయన సొదరుడు ఉయికా అర్జున్ను మావోయిస్టులు హతమార్చారు. అప్పటి నుండి ఆ ప్రాంత ఆదివాసీలు, ఇటు పోలీసులు.మావోయిస్టులపై ఎదురుదెబ్బ తీయడానికి డేఘా కండ్లతో ఇన్పార్మర్ల సహాకారంతో గాలింపు చర్యలు ముమ్మరం చేసారు. మొలుగు, భూపాలపల్లి భద్రాది కొత్తగూడెం జిల్లాల పరిధిలో 2022 వరకు భద్రు యాక్షన్ టీం కమాండర్గా పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. గత రెండు సంవత్సరాల క్రితం ఈ దండకారణ్యంలోనే పోలీస్ స్పెషల్ పార్టీ బలగాలు, భద్రు దళానికి కాల్పులు జరిగినప్పుడు, ఆనాడు తప్పించుకున్న భద్రు, ఆయన అనుచరులు, అదే ప్రాంతంలో భద్రుతో పాటు మిగతా నక్సల్స్ మృతి చెందడం గమనార్హం. మృతి చెందిన మావోయిస్టుల నుండి రెండు ఎకె 47 ఆధునాతన ఆయుదాలు, ఎస్ఎల్ఆర్తో పాటు పలు ఆధునాతన ఆయుదాలు, ఏడు కిట్ బ్యాగులు, పార్టీ సాహిత్యం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పక్కా వ్యూహాత్మాకంగా పోలీసులు, పిఎల్జిఎ వారోత్సవాలను కట్టడి చేసేందుకే వారోత్సవాలకు ఒకరోజు ముందే మావోయిస్టు పార్టీకి కోలేకోలేని దెబ్బను చవిచూపించారు.





### చెల్పాక ఎన్కౌంటర్పై.. అనుమానాలు.. ?

మొలుగు జిల్లా చెల్పాక ఎన్కౌంటర్పై మృత్యుకోయలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పిఎల్జిఎ 24వ సంవత్సరం వార్షికోత్సావాలు నిర్వహించేందుకు మొలుగు ప్రాంతానికి వచ్చిన మావోయిస్టులకు నమ్మకమైన వారే పోలీసులతో కుమ్మక్కై, వారి తినే అన్నంలో విష ప్రయోగం జరిగినట్లు గుత్తికోయలు ఆరోపిస్తుండగా, మావోయిస్టుల మృతదేహాలను పోస్టుమార్టం చేయించాలని మానవ హక్కుల సంఘం ఆదివారం డిమాండ్ చేసింది. ఈ ఎన్కౌంటర్పై మాజీ మంత్రి తన్నీరు హరీష్రావు స్పందిస్తూ, ఆరెస్టులు, నిర్భందాలు కంచెలు ఆకాంక్షలు ఒకవైపు, బూటకపు ఎన్కౌంటర్లు మరోవైపు తెలంగాణ ప్రాంతంలో అశాంతిని రేపుతున్నాయని హరీష్రావు సోషల్ మ్యాదమాల్లో ట్విట్ చేసారు.

# యూజీసీ గుర్తింపు లేని డిగ్రీలకు ఉద్యోగాలు

కానీ ఈ విషయాన్ని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా అన్ని ధ్రువ పత్రాలు సరిగానే ఉన్నాయని జిల్లా విద్యాధికారి క్లీన్ చీట్ ఇచ్చి ఉద్యోగ నియామక పత్రాలు వారికి ఇచ్చాడు.ఈ విషయంలో అర్హులైన బాధిత నిరుద్యోగులు వారి నియమకాన్ని సవాల్ చేస్తూ జిల్లా కలెక్టర్ కు,జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. హిందీ పండిట్ అర్హత డిగ్రీ డిగ్రీలో నిబంధనల మేరకు హిందీ ఉపాధ్యాయులుగా ఎంపిక కావాలంటే డిగ్రీలో ప్రత్యేక సబ్జెక్టుగా హిందీ చదివి ఉండాలి.కానీ నిబంధనలు ఉల్లంఘిస్తూ ధ్రువపత్రాలు సరిగా పరిశీలించక సంబంధిత అర్హతలు లేకపోయినా 8 మంది అభ్యర్థులకు నియమక ఉత్తర్వులు ఇచ్చారంటున్నారు. నియామక ఉత్తర్వులు అందుకున్న వారు సంబంధిత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.యుజిసి నిబంధనల ప్రకారం హిందీ విద్వాన్ పూర్తిస్థాయి డిగ్రీ కానప్పటికీ దాన్ని పరిగణలోకి తీసుకొని అర్హులు కాని వారికి ఉద్యోగాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం. వీరి నియామకాల వెనుక ఎవరి హస్తం ఉంది.ఎవరికి ఎంత వాటాలు అనేది నిరుద్యోగ యువకుల్లో చర్చంశనీయం అయ్యింది.ఎందుకు నిరుద్యోగులను పై అధికారులు పట్టించుకోవడం లేదు అని అనుకుంటున్నారు. ఇలాంటి సంఘటనల వల్ల నిరుద్యోగ యువతకి ప్రభుత్వంపై జిల్లా అధికారులపై నమ్మకం కలుగుతుందా..! రక్షించిన వారే భక్షిస్తే ఎట్లా.! అని నిరుద్యోగులు సందిగ్ధంలో ఉన్నారు. గత రెండు నెలలుగా బాధిత నిరుద్యోగ అభ్యర్థి తనకు న్యాయం చేయాలని సిరిసిల్ల కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నాడు. చివరికి ప్రజావాణిలో కూడా ఫిర్యాదు కూడా చేశాడు. బాధిత అభ్యర్థి పొన్నం రాజు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల నియామకమైన హిందీ ఉపాధ్యాయుల్లో చాలామంది అనార్హులు ఉన్నారని వారిలో ఇద్దరు పేరులను కూడా అధికారులకు మెన్షన్ చేసి రాత పూర్వకంగా జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేయడం కోసమేరుపు.ఖమ్మం జనగామ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇలాంటి సంఘటనలు జిల్లా కలెక్టర్ దృష్టికి రాగానే అనర్హులను విద్యాపత్రాలు పరిశీలించి తొలగించినారు. వారి ఉద్యోగాలను అర్హులను ఉద్యోగంలో నియమించి న్యాయం చేశారు.

### మాకు న్యాయం చేయాలి

పొన్నం రాజు అను నేను సాధారణ నిరుపేద కుటుంబం నుంచి వచ్చినాను.చదువు కోసం ఎన్నో కష్టాలు ఎదుర్కొని చదువుకున్నాను.ఈసారి తప్పకుండా ఉద్యోగం వస్తుందని ఎంతో నమ్మకంతో చదువుకున్నాను.కానీ అధికారుల తప్పిదం వల్ల నాలాంటి అర్హులైన నిరుద్యోగులకు న్యాయం జరగకుండా పోయింది.మాకు న్యాయం చేసి ఉద్యోగాలు ఇప్పిస్తారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిరుద్యోగులకు నమ్మకం ఉంది.

# నత్తనడకన రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ పనులు

**- పనులు ఇదే విధంగా కొనసాగితే కలుషిత నీరే దిక్కు**

**- తాగునీటి సరఫరాపై క్షేత్ర స్థాయిలో టిబిజికెఎస్ పరిశీలన**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మిక కుటుంబాలకు శుద్ధమైన మంచినీరు సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ పనులు నత్తనడక సాగుతున్నాయని, ఈ పనులు ఇదే విధంగా కొనసాగితే కార్మికుల కుటుంబాలకు రాబోయే వేసవి కాలంలో కలుషిత నీరే దిక్కవుతుందని టిబిజికెఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికుల కుటుంబాలకు తాగునీటి సరఫరా పరిస్థితిపై గోదావరిఖని గోదావరి వద్ద క్షేత్ర స్థాయిలో ఆదివారం టిబిజికెఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కార్మిక కుటుంబాలకు కలుషిత నీరు సరఫరా అవుతుండటంతో కార్మిక కుటుంబాలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికుల కాలనీలలో చేతి పంపులు వేయాలని, స్వచ్ఛమైన మంచినీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వందల కోట్లు లాభాలు వస్తున్నాయని చెబుతున్న యాజమాన్యం కార్మికులకు మంచినీటి సరఫరాలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తుందని, దాదాపు 14వేల మంది కార్మికులు పని చేస్తున్న రామగుండం ఏరియాలో మంచినీటి సరఫరా సమస్య తీవ్రంగా ఉందని సింగరేణి యాజమాన్యం దృష్టి సారించాలని కోరారు. త్వరితగతిన రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ బెడ్ నిర్మాణం పనులు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, వడ్డెపల్లి శంకర్, చెల్పూరి సతీష్, దూట శేషగిరి, కోండ్ర అంజయ్య, జనగామ మల్లేష్, బొగ్గుల సాయి, మీస రాజు, భాస్కర్, ప్రసాద్ తదితరులున్నారు.

## సీఎం సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

పెద్దపల్లి ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 4న పెద్దపల్లి జిల్లా పర్యటన సందర్భంగా నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్, పెద్దపల్లి, రామగుండం, మాన కొండూరు, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ కవంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో కలిసి సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించారు . 9 వేలమంది మంది ఉద్యోగులకు నియామక పత్రాలను అందించుటకు , ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంగా పరిశీలించి ప్రభుత్వ యంత్రంగానికి జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తో అన్ని వర్గాలకు న్యాయం

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలో ఉండగా పది సంవత్సరాలు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి వాళ్లే కోర్టు నుండి జీవో తీసుకువచ్చి నిరుద్యోగుల కు తీవ్ర అన్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి వేలాదిగా నర్సింగ్ ఆఫీసర్స్, పోలీసు కొలువులు, గ్రూప్ ఫోర్త్ తదితర ఉద్యోగాలు అధికారంలోకి వచ్చి సంవత్సరం తిరగకముందే సుమారు 60 వేల నౌకరులు సీఎం రేవంత్ రెడ్డి ఇవ్వడం జరిగిందన్నారు. నిరుద్యోగులకు కొలువులు రావాలన్న, రైతులకు రుణమాఫీ కావాలన్నా, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాధ్యం చేసి చూపించారు అన్నారు. మూడు లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు పంట పండించిన ప్రతి రైతుకు పంట గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలకు 500 బోనస్ ఇవ్వడంతో రైతన్నలు సీఎం రేవంత్ రెడ్డి కి జై కొడుతున్నారు అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం అమ్మిస్తూ రైతన్నల పంటకు బాసటగా నిలుస్తున్నారు అన్నారు. ఈనెల 4న పెద్ద పెల్లిలో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభలో గ్రూప్ ఫోర్త్ లో ఉద్యోగాలు సాధించిన తొమ్మిది వేల మందికి ఉద్యోగ పత్రాలు ఇవ్వడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా ఈ మండలం నుండి సుమారు 6000 మందిని ఈ సమావేశమునకు స్వచ్ఛందంగా తరలివస్తున్నట్లు సారయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ నవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ సుబ్బనిరాజమల్లు, నాయకులు ఎండి మునీర్, గోలి సుధాకర్, రావి సదానందం ,మాదాసు సతీష్, ఎనగంటి రవి, శివరామకృష్ణ, రావి సదానందం, కలువల శ్యామ్, బుర్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పెద్దపల్లి జిల్లా పర్యటన వచ్చిన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ నెల 4న పెద్దపల్లి కలెక్టరేట్ ముందు ఆవరణలో సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా స్వాగతం పలికారు.

## మండల స్థాయి వ్యాసరచన పోటీలు

ప్రభాతవార్త ఎలిగేడు:

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు పోటీల్లో 22 మంది విద్యార్థులు పాల్గొనగా జడ్పీహెచ్ఎస్ సుల్తాన్పూర్ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ఈ ప్రణీత ప్రథమ బహుమతి సాధించింది ద్వితీయ బహుమతి ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని కోడూరి సాహిత్య జెడ్పిహెచ్ఎస్ పాఠశాల సుల్తాన్పూర్ విద్యార్థిని డి శ్రీలేఖ తృతీయ బహుమతి గెలుపొందారు విజేతలకు కాంప్లెక్స్ హెచ్ఎం గండ్ర దేవేందర్రావు బహుమతులను అందజేశాడు ఈ కార్యక్రమంలో సుల్తాన్పూర్ ఇన్చార్జి హెచ్ఎం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు అమరేందర్ ఓం ప్రకాష్లు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు

## హలో మాల చలో హైదరాబాద్.

బీర్పూర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలానికి చెందిన మాల మహానాడు సంఘం సభ్యులు ఆదివారం రోజు హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన కార్యక్రమానికి హలో మాల చలో హైదరాబాద్ అంటూ తుంగూరు గ్రామ మాల మహానాడు సంఘం తరపున సభ్యులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాల మహానాడు సంఘ సభ్యులు మాట్లాడుతూ మాల హక్కుల పోరాటానికి తలపెట్టిన సభకు తమ వంతుగా భాగస్వాములై మాలహక్కుల కొరకు పోరాడుతామని బీర్పూర్ మండలంలోని ప్రతి ఒక్క మాలలు పోరాటంలో భాగస్వాములు కావాలని జై భీమ్ జై జై భీమ్ అంటూ నినాదించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండలము లోని వివిధ గ్రామాల మల మహానాడు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రూటు మార్చిన దొంగలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలం లో దొంగలు రోజుకో పంతా ఎంచుకుంటున్నారు రైతులు ధాన్యం అమ్ముకునే పనిలో ఉండటం గమనించిన దొంగలు పొలాలు వద్దకు రైతులు రాకపోవటంతో వ్యవసాయ పంపుసెట్లకు చెందిన వస్తువులను ఎత్తుకెళుతున్నారు. వెంగళాపూర్, చెందోలీ , దట్నూర్ శివార్లలో వ్యవసాయ పంపు సెట్ల వద్ద కాపర్ వైర్ ఎత్తుకెళ్లగా ఈసారి బొంకుర్ గ్రామం లో ఆరుగురు రైతులకు చెందిన పొలాల వద్ద నుండి మోటార్ స్టార్టర్, ఫీజులు పోయాయని రైతులు తెలిపారు. వారు నారు మడిని దున్నటానికి మోటార్ స్టార్ట్ చెయ్యటానికి వెళ్లగా మోటారు స్టార్టర్, ఫీజులు, లేకపోవడంతో దొంగలు ఎత్తికెళ్ళినట్టు గుర్తించారు. రైతుల పొలాలు అన్ని పక్క పక్కనే ఉన్నాయని వారు తెలిపారు ఒక్కో స్టార్టర్, ఫీజులు, ఆటోమెటిక్ విలువ సుమారు నాలుగు వేల వరకు ఉంటుందని అన్నారు. ఒకే రైతుకు చెందిన రెండు స్థార్టర్లు ఎత్తుకెళ్లినట్టు వారు తెలిపారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

మల్లాపూర్, ప్రభాతవార్త:



పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను ఆది8 పట్టుకుని కేసు నమోదు చేసినట్లు మల్లాపూర్ ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ .. మండలంలోని చిట్టాపూర్, ధర్మారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయత సమాచారం మేరకు సోదాలు నిర్వహించగా ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడినట్లు తెలిపారు. ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.17785 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ట్రాక్టర్‌పై నుండి పడి వ్యక్తి మృతి

సారంగాపూర్ ప్రభాత వార్త :

మండలం లో నీ లచ్చ నాయక్ తండా గ్రామానికి చెందిన గూగులోత్ శ్రీనివాస్ (32 ), అనే వ్యక్తి, ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పై నుండి పడి. మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది పోలీసుల కథనం ప్రకారం అదే గ్రామానికి చెందిన చిగిరి రాజన్న అనునతని వద్ద డ్రైవర్ గా పనిచేస్తూ ఆదివారం మధ్యాహ్నం ట్రాక్టర్లో వడ్లు లోడ్ చేసుకుని తిరిగి వస్తుండగా అకస్మాత్తుగా ట్రాక్టర్ పై నుండి కిందపడి కింద పడగా ట్రాక్టర్ మధ్య టైర్ చాతిపై ఎక్కగా అతను అక్కడక్కడ చనిపోయినాడు. అతని భార్య గుగులోతు మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దత్తాత్రి తెలిపారు

## సింహగర్జనకు తరలిన మాలలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

హైదరాబాద్ జింఖానా గ్రౌండ్‌లో ఆదివారం జరుగుతున్న మాలల సింహగర్జన మహాసభకు గోదావరిఖని నుంచి మాల సంఘం నాయకులు, కుల బాంధవులు అధిక సంఖ్యలో ఆదివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాల జాతి ఐక్యత కోసం, మాలల హక్కుల కోసం నిర్వహిస్తున్న మాల సింహగర్జన మహాసభకు పెద్దపల్లి నుంచి 60 మంది ప్రైవేట్ బుస్సులు, కార్లు తదితర వాహనాలలో సుమారు 5వేల మంది తరలివెళ్తున్నట్లు తెలిపారు. గోదావరిఖని నుంచి 18 బస్సుల్లో, కార్లలో పార్టీలకు అతీతంగా సుమారు 3వేల మంది హాజరవుతున్నట్లు తెలిపారు. ముందుగా స్థానిక చౌరస్తాలో పలు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా బాధ్యులు బద్దం డేనియల్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన వారిలో కన్వీనర్ మద్దెల శ్రీనివాస్, మాల సంఘం నాయకులు గుమ్మడి కుమారస్వామి, దేవ వెంకటేశం, గడ్డం నారాయణ, దొంత శ్రీనివాస్, జెవి రాజు, కత్తెరమల్ల రమేష్, బొమ్మక వెంకటేశ్వర్లు, పిట్టల వెంకటి, కొండ కుమార్, సోగాల వెంకటి, కడమండ్ల శ్రీహరి, ఎరుకల నాగరాజు, శ్రీహరి, మాలెం మధు, మల్లెపల్లి నాగేష్, ఎరుకల లక్ష్మణ్ రావు, సంకె అశోక్, గొడిశెల భీమ్‌సేన్ తదితరులున్నారు.



# హైదరాబాద్ తరలిన అంబేద్కర్ మాల సంఘ నాయకులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



హైదరాబాదులో జరిగిన హలో మాల..చలో

హైదరాబాద్... మాలల సింహ గర్జనకు కోరుట్ల పట్టణ మండల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల సంఘ నాయకులు సుమారు 1000 మంది ఆదివారం బయలుదేరి వెళ్లారు. ముందుగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు జెండాను ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు కోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నా మని, మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టేందుకే మనువాద పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్నారు. దేశంలో మాలల సత్తాను చూపిస్తామని తెలిపారు. ఈ మాలల సింహ గర్జనకు రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాదిగా మాలలు హాజరై సభను విజయవంతం చేయడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, రాజనర్సయ్య, ఉయ్యాల శోభన్, బద్ది మురళి, రాజేందర్, రాస మల్ల రాజనర్సయ్య, గోరువంతుల నారాయణ, బొలుమల్ల నరేష్, బద్ది సంజీవ్, గంగారెడ్డి, ఉమ్మడి గంగాధర్, సుమన్, ప్రశాంత్ ,చంద్రం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంబరాలపై ఆనందం వ్యక్తం చేసిన జువ్వాడి

**-కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు ప్రభుత్వం**

కోరుట్ల, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు ప్రభుత్వం అని, రైతు సంబరాలపై ఆనందం వ్యక్తం చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని, ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ 175 వేల కోట్ల బ్యాంకు బకాయి ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని, కొన్ని సాంకేతిక కారణాల వల్ల మిగిలిన రైతులకు కూడా త్వరలోనే రుణమాఫీ చేస్తామని శనివారం నిర్వహించిన రైతు పండుగలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేయడం జరిగిందన్నారు. రుణమాఫీ కాకుండా మిగిలి ఉన్న 2740 కోట్ల రుణమాఫీ



త్వరలోనే పూర్తి చేస్తామని రైతు బీమా తో పాటు సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని కేవలం అయిలాపూర్ గ్రామంలోనే 44 మంది రైతులకు 3376 క్వింటాళ్ల వరి ధాన్యానికి 16 లక్షల 88 వేల 100 రూపాయల బోనస్ వచ్చిందన్నారు.

# కనుల పండుగగా శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి భక్తుడు నిమిషకవి నాగరాజు శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ మహోత్సవం కనుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృత భిషేకాలు, అభిషేకార్చనలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప దేవాలయంలో డిసెంబర్ 1 నుండి జనవరి 15వ వరకు దీక్షాస్వాములకు నిత్యాన్న దానాన్ని ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రామశర్మ గారి వైదిక నిర్వహణలో ఆలయ ఉపాధ్యక్షులు నిమిషకవి నాగరాజు 18వ దీక్ష సందర్భంగా ఆలయంలో అష్టాదశ కళశ మహా పడిపూజ నిర్వహించారు. ఈ పడిపూజ సందర్భంగా ఆలయంలో 70 లక్షలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు తనవంతుగా రూ.1,11,116/ లు నాగరాజు విరాళంగా ప్రకటించారు. మరియు ఆలయ కమిటి సాంస్కృతిక కార్యదర్శి గెల్లె శ్రీనివాస్ రూ.51,116/లు, ప్రముఖ కాంట్రాక్టర్ ఎన్నమనేని మురళీధర్రావు రూ.25,100/లు, కొమ్మతోటి భాస్కరరావు మేస్త్రి రూ. 11,111/లు, పండిత్ లక్ష్మీనారాయణ రూ.5116/లు విరాళంగా ప్రకటించారు.

# ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా 2024 డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి తెలిపారు. అందులో భాగంగా ఆదివారం మున్సిపల్ కమిషనర్ ఆదేశాల ప్రకారం కోరుట్ల లోని అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి గారు మాట్లాడుతూ డిసెంబర్ ఒకటి నుండి తొమ్మిది వరకు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రతి వార్డులో మెయిన్ డ్రైనేజీలు, వార్డులలో ఉన్న మురికి కాలువలు తీయించి ట్రాక్టర్ ద్వారా లిఫ్ట్ చేయించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ గారు, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, మున్సిపల్ జవాన్లు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చందుర్తి డిసెంబర్ 1 ప్రభాతవార్త :

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన గుంటి నాగరాణి కి రూ.15000/ నిట్టు లావణ్య కు రూ.13000/ మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మ్యాకల పర్శరాములు నాయకులు గొల్లపల్లి పర్శరాములు, ఎండి సమీర్, నాగం ఐలయ్య, కోరే దేవయ్య, పెద్ది మల్లయ్య, నాగం సంతోష్, నాగం పర్శరాములు , అయోధ్య పరశురాములు, నాగం లింబయ్య, మద్దిరాల భరత్, నాగం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లియాఫీ సంఘ నూతన అధ్యక్షుడిగా గట్టు రాములు

చిగురుమామిడి, ప్రభాతవార్త

కరీంనగర్ డివిజన్ పరిధిలో గల హుస్నాబాద్ ఎల్ఐసీ బ్రాంచి ఏజెంట్ల సంఘం (లియాఫీ)నకు సంబంధించిన సర్వసభ్య సమావేశం అనంతరం లియాఫీ డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం రోజున నిర్వహించారు. ఇందులో అధ్యక్షుడిగా గట్టు రాములు, ప్రధాన కార్యదర్శిగా వేముల వీరస్వామి, కోశాధికారిగా గౌరబోయిన కొమురెల్లి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు లియాఫీ డివిజన్ అధ్యక్షులు గట్టు రాజయ్య తెలిపారు. వీరు మాట్లాడుతూ ఏజెంట్ల సంక్షేమం కోసం నూతన కమిటీ నిరంతరం పనిచేయాలని, ఏజెంట్ల సంఘ భవన నిర్మాణం కొరకు కృషి చేయాలని, ఐక్యంగా కలిసి కట్టుగా ఏజెంట్ల హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని రాజయ్య పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన కమిటీని అభినందించిన పొలిటికల్ యాక్షన్ కమిటీ చైర్మన్ బోయినపల్లి ప్రభాకర్ రావు మాట్లాడుతూ కమిటీ అంతా స్నేహపూర్వకంగా కలిసి పనిచేయాలని అన్నారు. నూతన అధ్యక్షుడు గట్టు రాములు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఏజెంట్ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరికి అందుబాటులో ఉండి నిరంతరం సేవల్ని అందిస్తానన్నారు.లియాఫీ డివిజన్ ప్రధాన కార్యదర్శి పెంచాల రంగారావ్, కోశాధికారి గంధం వెంకటేశ్వర్లు, వివిధ బ్రాంచీల అధ్యక్ష, కార్యదర్శులు, హుస్నాబాద్ బ్రాంచి సీనియర్ ఏజెంట్లు పొల్సాని బాపురావు, దూడం నాగభూషణం, బసిరెడ్డి లక్ష్మారెడ్డి, వెల్ది శ్రీనివాస్రావ్, బాషవేని రాజయ్య, దొడ్డి ప్రేమ్కుమార్, అన్నాడి మల్లారెడ్డి, వెల్దండి భాస్కర్, రామాచారి, లింగారెడ్డి, దేవయ్య, మావురపు రాజు, నారోజు రవీంద్రచారి, అంజారెడ్డి, సంం తిరెడ్డి, రాజేంద్రప్రసాద్, విజయ్, కదారి రమేష్, జాగిరి రాజు, బాలయ్య, చందర్, కనుకయ్య, లక్ష్మయ్య, బాలకొమురయ్య, రాజారాం, గంగారాం, రాజు తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల వార్త



# డాక్టర్ పేట భాస్కర్‌ను పరామర్శించిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం

కోరుట్ల, ప్రభాతవార్త:



గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో కాలుకు గాయమై ఇంట్లో విశ్రాంతి పొందుతున్న తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ను తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ నేత, న్యాయవాది దాసర్ల శ్రీశైలం ఆదివారం కోరుట్ల పట్టణంలోని పేట భాస్కర్ పరామర్శించారు. ప్రజాగొంతుకగా నిరంతరం ఉద్యమించే నేతకు ఇలా జరగడం బాధాకరమని, ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకొని తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మొదటి సారి తన ఇంటికి వచ్చిన శ్రీశైలం ను భాస్కర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నునూరుకాపు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు షాహెద్ మహ్మద్ షేక్, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు శనిగారపు రాజేష్, నాయకులు పడిగల అజేయ్, గణేష్ ,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని సి ప్రభాకర్ గ్రంథాలయంలో స్వేచ్ఛ సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని సురేఖ నర్సింగ్ హోమ్ వైద్యుల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కోరుట్ల సీఐ సురేష్ బాబు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు సోమేశ్వర్, శ్రీకాంత్, సాయి నవ్యలు సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. చికిత్సలో అవసరమైన వారికి ఈసీజీ, 2డిఈకో పరీక్షలు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ సాహిత్య సమితి అధ్యక్షుడు రాష్ట్ర భూమయ్య,ఉపాధ్యక్షుడు రుద్ర నాగరాజు, శ్యాంసుందర్ రాజశేఖర్ రాచకొండ పెద్ద దేవయ్య బోయిని సత్యనారాయణ, ముక్కెర శేఖర్, కటుకం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తానని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 7వ వార్డులో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గెలిపించిన ప్రజలకు అభివృద్ధి తో రుణం తీర్చుకుంటా అని,ప్రజల అభీష్టం మేరకు వార్డు అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు ఎమ్మెల్యే. 5 ఏండ్ల లో ప్రతి వార్డుకు దాదాపు 2 కోట్ల వరకు నిదులు మంజూరు చేయటం జరిగింది అని,అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, స్థానిక కౌన్సిలర్ రేణుక మొగిలి, కోలగని ప్రేమలత సత్యం ,కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ ,పట్టణ వార్డు నాయకులు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్ విశ్వవిద్యాలయాల సౌత్ జోన్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థినులు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు శాతవాహన విశ్వవిద్యాలయం నిర్వహించిన విశ్వవిద్యాలయ మహిళల అంతర్ కళాశాలల పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచినందుకు వచ్చే నెల డిసెంబర్ 27 నుండి 30 తేదీ వరకు కేరళ రాష్ట్రము కాలికట్ విశ్వవిద్యాలయంలో నిర్వహిం చబోయే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయ ఖో ఖో పోటీల్లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న డి సోని శాతవాహన విశ్వవిద్యాలయం తరపున పాల్గొంటుందని వాలీబాల్ పోటీల్లో బుదే మోనిక అథ్లెటిక్స్ పోటీల్లో మామిడాల సాత్వికాంజలి అమర్లపూడి కీర్తి ఎంపికయ్యారని రానున్న రోజుల్లో సౌత్ జోన్ పోటీలకు శాతవాహన యూనివర్సిటీ తరపున వీరు పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ గునుక శ్రీలత తెలిపారు వీరికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా లావుడ్యా హరిరాంను ప్రత్యేకంగా అభినందించారు ఎంపికైన విద్యార్థినులను ప్రతిభ కనబరిచినందుకు వైస్ ప్రిన్సిపాల్ గువ్వ అమృత కళాశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థినులు అభినందించారు



## నూతన పిఆర్‌సి వెంటనే ప్రకటించాలి

**-టిఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర రెండవ పిఆర్సీని ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల లో భాగంగా వెంటనే ప్రకటించి అమలు పరచాలని, టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం రోజు స్థానిక జగిత్యాల లోని ఒక ప్రైవేట్ కళాశాలలో జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో టీఆర్టీఎఫ్ జగిత్యాల జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెన్షనర్లు, కూడా భాగస్వాములే అని, వారి భాగస్వామ్యంతోనే ప్రభుత్వం విజయాలు సాధిస్తుందని విజయ ఫలాలను ఉద్యోగులకు కూడా అందించాలని కోరారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీఎలను వెంటనే ప్రకటించాలని కోరారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.317 జీవో మేరకు స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు అందరికీ స్థానిక జిల్లాలకు పంపించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తదనుగుణమైన ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు.మధ్యాహ్నం భోజనం నిర్వహణలో ఉపాధ్యాయులు పాత్ర తగ్గించి ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించుటకు చర్యలు చేపట్టాలని కోరారు. విద్యా రంగ సంస్కరణలపై ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో, విద్యారంగ నిపుణులతో చర్చించి విద్యార్థులకు శ్రేయస్సు కల్పించే నిర్ణయాన్ని అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ సుంకిశీల ప్రభాకర్ రావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గజభీంకర్ గోవర్ధన్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయిని విజయానందరావు, బొల్లె చిన్నయ్య, బేతి సాయి కృష్ణ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గంగుల రణధీర్, జిల్లా బాధ్యులు గుర్రం రాజు, అంగడి రవీందర్, సతీష్ గౌడ్, ఓడెల శేఖర్, నాగభూషణం, హరీష్ , రాజ్ కిషోర్, మైపాల్, సమియొద్దీన్ సతీష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని తీసుకెళ్లిన కొడుకులు

**జగిత్యాల టౌన్ డిసెంబర్ 1:**



కన్న తల్లిని శ్మశాన వాటికలో వదలిపెట్టిన కనికరం లేని కుమారులు ఆర్డీవో మధుసూదన్,సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ చొరవతో వృద్ధురాలిని తమతో తీసుకెళ్లారు.ఆర్డీవో మధుసూదన్ స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సహకారంతో వృద్ధురాలి కుమారులను ఆర్డీవో కార్యాలయానికి పిలిపించారు.తల్లిని ఇలా వదలిపెట్టితే 3 నెలల జైలు శిక్ష ,జరిమానా కేసు ఉంటుందని,తల్లీ కొడుకుల బంధం పై ఆర్డీవో మధు సూదన్,సీనియర్ సిటిజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సెలింగ్ ఇచ్చారు.మరోసారి ఇలా చేయమని రాత పూర్వకంగా ఆ కుమారులు సమ్మ తి పత్రం రాసిచ్చారు.అనంతరం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో సఖీ కేంద్ర పర్యవేక్షణ లో ఉన్న వృద్ధురాలిని కుమారులకు అప్పగిం చారు.సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,సఖీ కేంద్ర అడ్మిన్ లావణ్య,ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ బుగ్గారం మండల అధ్యక్షుడిగా నక్క జితేందర్

**బుగ్గారం 1 నవంబర్ ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా బుగ్గరం మండలం ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నికలు జరుపుకున్నారు మండల అధ్యక్షుడిగా నక్క జితేందర్ ను ఏకగ్రీ వంగా ఎన్నిక అయ్యారు. ఆదివారం రోజు ఎమ్మార్పీఎస్ ధర్మపురి నియోజ కవర్గ ఇన్చార్జ్ చిర్ర లక్ష్మణ్ సభ అధ్యక్షతన యంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుగ్గారం మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షునిగా నక్క జితేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షుడిగా దూడ లక్ష్మణ్ అధికార ప్రతినిధిగా గద్దం రమేష్ ఉపాధ్యక్షులుగా గజ్జల లక్ష్మీనారాయణ, ఎర్రం లక్ష్మణ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యంఎస్పి జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం ఏర్పడిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కార్యచరణ చేయాల్సి ఉంటుందని వర్గీకరణను వ్యతిరేకిస్తున్న శక్తులను ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎంఆర్పిఎస్ అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## సింహ గర్జనకు బయలుదేరిన మాల సంఘ నాయకులు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :**



జగిత్యాల మండలం రూరల్ హలో మాల చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆదివారం రోజున మాలల జాతీయ అధ్యక్షుడు పిలుపునిచ్చిన మేరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో తలపెట్టిన మాలల సింహ గర్జన సభకు తరలి వెళ్లిన రూరల్ గ్రామం తిప్పన్నపేట మాల మహానాడు సంఘ సభ్యులు ఈ సందర్భంగా సింహగర్జనను విజయవంతం చేయాలని ప్రతి ఒక్క మాల సంఘ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ మాల సంఘ నాయకులు లక్ష్మినర్సయ్య వెంకటేష్ గంగన్న తిరుపతి చందు గంగాధర్ నారాయణ గంగ రాజు రాజన్న రమేష్ దేవన్న రాజేష్, తిప్పన్నపేట మాల సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**-ముఖ్య అతిథిగా హీరో శ్రీకాంత్**

**సారంగాపూర్ ప్రభాత వార్త :**



ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకం. ఆట పాటలు, చిల్లర పనులు కష్టం సుఖం ఇలా ఏదైనా కానీ అన్నింట్లో మన వెన్నంటే ఉండి సపోర్ట్ చేసేది ఒక్క స్నేహితులు మాత్రమే. కన్నా మన జీవితంలో చెరగని ముద్ర వేసేది పదవ తరగతి వరకు చదువుకున్న దోస్తులు.. వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరపు రానివి.. పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ కొన్ని ఏళ్ల తర్వాత అందరు ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకుంటే ఎంత ఆనందంగా ఉంటుందో.. అలా కలిసి జ్ఞాపకాలు నెమరేసుకున్న వారే జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలము కొనాపూర్ పెంబట్ల ఉన్నత పాఠశాలలో చదివిన 19951996 పదవ తరగతి బ్యాచ్.. విద్యారుల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హీరో శ్రీకాంత్ హాజరయ్యారు ఆదివారం కొనాపూర్ పెంబట్ల స్థానిక ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. 28 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా పదవ తరగతి వరకూ చదివి విడిపోయిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ పలకరింపుల మధ్య, ఉద్వేగ భర్తగా ఒకరికొకరు ఆశీర్వదించి క్షేమ సమాచారాలు తెలుసుకొని చాలా సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా విద్యా అప్పుడు బుద్ధులు నేర్పిన గురువుల కి నమస్కరించి వారిని ఘనంగా సన్మానించారు, అదేవిధంగా ముఖ్య అతిథులు హీరో శ్రీకాంత్‌ని ఘనంగా సన్మానించారు

## మృతుని కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త**



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన నలువాల భగత్ నవంబర్ 29వ తేదీన లక్ష్మీపూర్ కమాన్ వద్ద చెట్టుకు ఢీకొని ప్రమాదంలో మర ణించగా వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు అనంతరం జాబితా పూర్ రూరల్ గ్రామానికి చెందిన అణువురం రవి గౌడ్ తండ్రి రాజన్న అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వారి వెంట నాయకులు తదితరులు ఉన్నారు

# అన్ని వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కొనరావుపేటలో ముదిరాజ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మెదక్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి నీలం మధులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల అభ్యున్నతికి తన సాయశక్తుల కృషి చేస్తానని, ముదిరాజ్‌లను బిసి ఎలోకి మార్చేందుకు ప్రభుత్వంతో మాట్లాడుతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రానికి 25 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తుందని, స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్‌లకు ప్రాధాన్యత కల్పించనుందని తెలిపారు. ముదిరాజ్ సంఘంలో ఎవరైనా రైతులు ఏ కారణంతో మరణించిన రూ.5లక్షల బీమా పరిహారం ఆ బాధిత కుటుంబానికి అందించేందుకు బీమా సంస్థకు ప్రీమియంగా రూ.1455 కోట్లు చెల్లించిందని అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకాన్ని నిరాటంకంగా అందిస్తుందని, ఉచిత విద్యుత్ ఈ ఏడాది రూ.10,444 కోట్లు సబ్సిడీగా చెల్లించామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టడం వల్లనే కోటి 30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించినట్లు బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని, ఈ సారి



కాళేశ్వరం నీరు బొట్టు ముట్టకుండా కోటి 5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును బిఆర్ఎస్ ఎటిఎంలా వాడుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కీసరి శ్రీనివాస్, నాయకులు కొలకాని నాగరాజు, బోండ్ల రమేష్ తదితరులున్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత


ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమం లో భాగంగా మొదటి రోజు ఆదివారం విద్యాశాఖకు కేటాయించినారు. అందులో భాగంగా జగిత్యాల జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల స్థాయిలో పునరుత్పాదక ఇంధన వనరులుపైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా రుష్మిత గోదూర్, సంతోషి కోజన్ కొత్తూరు, హరిశిక ఇబ్రహీంపట్నం గెలుపొందినారు. గెలుపొందిన విద్యార్థులకు మండల స్థాయిలో బహుమతులు అందించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమం లో మండల విద్యధికారి బండారి మధు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజన్న, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు

## అనాథ అమ్మాయికి రూ 10 వేలు అందజేసిన సామాజిక సేవకులు సూర శివశంకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. తండ్రి అనారోగ్యంతో గత నాలుగు సంవత్సరాల క్రితం మృతి చెందగా 9వ తరగతి చదువుతున్న ఇస్లావత్ నవ్యశ్రీ అనాథగా మారింది. వార్త పత్రికల ద్వార సమాచారం తెలుసుకున్న జగిత్యాల జిల్లా పట్టణ సామాజి కసేవకులు సూరజ్ శివశంకర్ రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలం నిమ్మపెల్లి గ్రామానికి వెళ్ళి ఇస్లావత్ భాస్కర్ భారతి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, అనాథగా మారిన నవ్యశ్రీకి రూ 10 వేలు ఆర్థిక సహాయం అందజేసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నవ్యశ్రీ చదువు కోసం మరొక వ్యక్తి గుప్తదానంగా రూ 5 వేలు విరాళంగా అందించారు. సంతోషంగా బ్రతుకుతున్న వీరి జీవితం విధి వక్రీకరించి భాస్కర్ భారతి దంపతులు మృతి చెందగా కూతురు బోరున విలపించింది. సూరజ్ శివశంకర్ నవ్యశ్రీకి ధైర్యం చెప్పి శ్రద్ధగా చదువుకుని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి బాలక్రిష్ణ, కారంగుల లక్ష్మణ్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## జామ మసీద్ కమిటీ అధ్యక్షునిగా ఎండి రఫీ

మల్లాపూర్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జామా మసీద్ కమిటీ అధ్యక్షుడిగా మహ్మద్ రఫీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నా అధ్యక్షుని ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు అలాగే సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యక్షునిగా షేక్ పాషా, కోశాధికారిగా ఎండి అప్సర్ షేక్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా షేక్ చాంది, సంయుక్త కార్యదర్శిగా ఎండి అంకుశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం జగిత్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నీ ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్న జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూరకరకాల కారణాల తో ఎయిడ్స్ సోకుతుంది. ఎయిడ్స్ రోగులు సాధారణ రోగులే అని,అంటువ్యాధి కాదు అన్నారు.సోకిన వారిని సమాజం లో చులకన చేయడం తగదు..విబీ మీడియా మిత్రులు ఎయిడ్స్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్,డిప్యూటీ వైద్య అధికారి శ్రీనివాస్, ఐ ఎం ఎ ప్రధాన కార్యదర్శి డా. శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి డా.సుధీర్, డా.జైపాల్, వైద్యులు,నర్సింగ్ విద్యార్థులు, ఆశా వర్కర్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ యువజన నాయకుని జన్మదినం

రామగిరి ప్రభాతవార్త:



బీఆర్ఎస్ యువజన రామగిరి మండల అధ్యక్షుడు కొండవేణ సుధాకర్ జన్మదిన వేడుకలు నాగేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు,సన్నిహితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం బాణసంచా పేల్చారు. రానున్న రోజుల్లో రాజకీయపరంగా మరో మెట్టు ఎక్కాలని ఆకాంక్షిస్తూ, బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడడానికి తమ వంతు కృషి చేయాలని అన్నారు. మల్యాల సారయ్య, హర్షవర్ధన్, అశోక్, సమ్మయ్య, అనిల్, నరేష్ ,అంజి, కుమార్, కార్తీక్, అజయ్, గణేష్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

## తిమ్మాపూర్ లో ఉచిత వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో మెడికవర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో 120 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో టెస్ట్ మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు ద్వారా మెడికవర్ యాజమాన్యం ప్రజల వద్దకు వచ్చి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తుందన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి నిరంతర సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ శిబిరంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, ఆసుపత్రి సిబ్బంది కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో గోవర్ధన్ కు ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మెట్పల్లి పట్టణ గంజివాడ చైతన్య నగర్ ఆర్యవైశ్య వాడకట్టు సంఘాల ఆధ్వర్యంలో టిపిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు మరియు మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరు నవీన్ ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో గంజి వాడకట్టు సంఘం అధ్యక్షుడు పడిగల శ్రీనివాస్, చైతన్య నగర్ వాడకట్టు సంఘం అధ్యక్షుడు పుల్లూరు నవీన్, భాశెట్టి హరీష్,దేవరశెట్టి, అరుణ్ లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు, దొంతుల పవన్, పొన్నట్టి అరుణ్, పాంపాటి అమర్నాథ్,దొంతుల శ్రీనివాస్, ఎల్మి రవి, మురికి దయాకర్,ఎల్ మీ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2 నుంచి నుంచి కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే

జగిత్యాల టౌన్ :

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే డిసెంబర్ 2వ తేదీ నుంచి ప్రారంభంకానుందని డీఎమ్,హెచ్ వో డాక్టర్ కె ప్రమోద్ కుమార్ తెలిపారు. డీఎంహెచ్ ఓ కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్ (ఎయిడ్స్, లెప్రసి) డాక్టర్ ఎన్ శ్రీనివాస్ తో కలిసి వైద్యాధికారుల, సూపర్వైజర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.డిసెంబర్ రెండవ తేదీ నుండి డిసెంబర్ 15వ తేదీ వరకు లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ఎల్ సి డి సి సర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు.జిల్లాలో 17 పిహెచ్‌సీ, 5 అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో సర్వే కొనసాగుతుందన్నారు.ఈ సర్వేలో ఆరోగ్య కార్యకర్తలు (ఏ ఎన్ ఎం ) ఆశా కార్యకర్తలు పాల్గొని సర్వే పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు.

# మహిళలకు వంటగది దేవాలయం లాంటిది

**-రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ ఆధ్వర్యంలో వంటల పోటీలు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



మహిళలకు వంటగది దేవాలయం లాంటిదని మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూటర్ ఆధ్వర్యంలో మన వంటగది మన బాధ్యత అనే వంటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ లావణ్య, ఎల్పిజి సేల్స్ చీఫ్ మేనేజర్ లలిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇంట్లో కుటుంబ సభ్యుల బాగోగులు చూస్తూ వారిని ఆరోగ్యవంతులుగా ఉంచడానికి ప్రతి మహిళ ఇష్టమైన పని వంట చేయడం అన్నారు . వంటశాల ఒక దేవాలయం లాంటిది అని అన్నారు. మనం చేసే వంట ఆరోగ్యవంతమైనది మరియు పరిశుభ్రమైనది అయి



ఉండాలని ఈ వంట తయారీ క్రమంలో మహిళలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత కూడా ఎంతో ఉందని అన్నారు అన్నారు.. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు భారత దేశ వ్యాప్తంగా 700 పట్టణాలలో మహిళలకు ఈ కుకింగ్ కాంపిటీషన్స్ నిర్వహించడం జరిగిందన్నారు. నాణ్యమైన మంచి పౌష్టిక ఆహారం తయారీ యొక్క ప్రాధాన్యతను వంట చేసే క్రమంలో పాటించాల్సిన శుభ్రత విషయాల పట్ల అదేవిధంగా ఈ వంట చేసే క్రమంలో ఎల్పిజి గ్యాస్ వాడకం లో తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈ లావణ్య మాట్లాడుతూ పూర్వకాలం నుండి భారతదేశంలో మంచి ఆహారం తయారు చేయడంలో స్త్రీల యొక్క పాత్ర ఎంతో గొప్పదని ఈ క్రమంలో వంట చెరుకును స్వీకరించడం వాడడం లో ఎన్నో సమస్యలను ఎదుర్కొనేవారు ఈ క్రమంలో అనేక శ్వాస మొదలగు ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ఇప్పుడు కొన్ని ప్రాంతాలలో వంట చెరుకు (కట్టెల) ద్వారా వంటలు చేస్తున్నారని అన్నారు. సాధ్యమైనంత వరకు అందరూ గ్యాస్ సిలిండర్ నే వాడాలని అన్నారు .ఇలా మహిళల యొక్క ఆరోగ్య భద్రత లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన పథకం ద్వారా దాదాపు అన్ని గ్రామాలు పట్టణాలలో గ్యాస్ సిలిండర్లను అర్హులైన వారందరికీ అందిస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరూ ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్లను వంటకు వాడాలని తద్వారా తమ తమ ఆరోగ్యాలను కాపాడుకుంటూ కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కూడా రక్షించిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పాముని వనిత సిరిసిల్ల పట్టణంలోని వివిధ ఎల్పిజి గ్యాస్ సహస్ర ఏజెన్సీ, పరమేశ్వరి ఏజెన్సీల డిస్ట్రిబ్యూటర్స్ మరియు మహిళలు పాల్గొన్నారు.




## సింహ గర్జనకు తరలిన మాలలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాజ్యాంగాన్ని రక్షించుకుందాం రిజర్వేషన్లు కాపాడుకుందాం అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి కోరుతూ హైదరాబాదులో తలపెట్టిన సింహగర్జనకు ఆదివారం మాలలు తరలి వెళ్లారు. ముందుగా గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు మాలలు పూలమాలలు వేసి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి పథ కాల వారిగా లబ్ది పొందిన 59 షెడ్యూల్డ్ కులాల వారిగా వివరాలపై శ్వేత పత్రం విడుదల చేసి, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల అమలు చేయాలన్నారు. అత్యున్నత న్యాయస్థానాల్లో సుప్రీంకోర్టు, హైకోర్టు,జిల్లా కోర్టులో ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం హైదరాబాద్ తరలి వెళ్లారు. తల్లి వెళ్ళిన వాళ్ళు జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దోసల చంద్రం.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర , మండల అధ్యక్షులు లక్కం బాబు, మల్యాల రాజేశ్వర్, మాలల ఐక్యవేదిక నాయకులు బిట్ల శివ, శ్రీనివాస్, కుమార్, దోసల రాజు,తోడేటి సుదర్శన్, టేకుమల్ల బాలయ్య, దోసల వికాస్ బాబు, టేకు మల్ల రాజు, బండ నవీన్, జీడి మల్లేశం, జీడి రమేష్, శంకర్, దోసల రామచంద్రం లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

తంగళ్ళపల్లి,డిసెంబర్ 1,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో లబ్ధిదారులు సోల్ల లత,మేడుదల గంగరాజు లకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ చెక్కులను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు,బూత్ అధ్యక్షులు గాదం తిరుపతి,యూత్ అధ్యక్షుడు మందాటి రమేష్,కాంగ్రెస్ నాయకులు పిల్లి ఎల్లయ్య, మందాటి అనిల్,గొర్రె రాజు, జూపల్లి మధు,సోల్ల ఎల్లయ్య,సోల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ఆపదలోనున్న వారికి పునర్జన్మ

గోదావరిఖని, ప్రభాతవార్త.

రక్తదానంతో ఆపదలోనున్న వారికి పునర్జన్మ ఇచ్చిన వారవుతారని ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు షేక్ హాజీ అలీ అన్నారు. రామగుండం కార్పొరేషన్ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హజరత్ టిప్పు సుల్తాన్ 274వ జయంతి సందర్భంగా గోదావరిఖనిలోని లేబర్ కోర్టు వద్ద నురాని అరబిక్స్కూల్లో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానంతో ప్రాణదాలవుతారన్నారు. . ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మీరు జాకీర్ అలీ, ఉపాధ్యక్షుడు సయ్యద్ జానీ, జాకీర్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ షేక్ హుస్సేన్, కోశాధికారి మోయిన్, చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మునివర్, సభ్యులు శాసవాజ్, రియాజ్ బేగ్, ఖాసీం, షరీఫ్, లేఖత్, మీర్ ఫయాజ్ అలీ, తాజ్, టిప్పు, అఫ్జల్, రహమత్, షఫీ, ఆటో, సయ్యద్ గౌస్ తదితరులున్నారు.

## పైప్ లైన్ పగిలి ..వృధాగా మిషన్ భగీరథ నీరు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పంచాయతీ సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ కొరవడింది. సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. గంభీరావుపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని రెండవ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతుంది. పైపులైన్ పగిలి నెల రోజులుగా వార్డులో నీరు వృధాగా ప్రవహిస్తున్న పంచాయతీ సిబ్బంది తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు తప్ప వృధాగా పోతున్న నీటికి మరమ్మత్తు పనులు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించి మిషన్ భగీరథ నీరు వృధా పోకుండా, ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ గా నాగభూషణం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి రాజన్న సిరిసిల్ల కన్వీనర్ గా గంభీరావుపేట మండలం నాగం పేట మాజీ ఎంపీటీసీ మెరుగు నాగభూషణం నియమితులయ్యారు. హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కన్వీనర్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా నాగభూషణంను నియమిస్తూ రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ సురేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ తనకున్న అనుభవాన్ని పరిగణలోకి తీసుకొని తనకు అప్పగించిన బాధ్యతను విస్మరించకుండా బీసీ నాయకత్వ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహకరించిన వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ప్రజా పాలన విజయోత్సవం పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి గంగారాం చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శయూత్ అధక్షుడిగా అల్లూరి గణేష్

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని ఆదర్శయూత్ సభ్యులు ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఆదర్శయూత్ సంఘ భవనంలో లాటరీ ద్వారా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అల్లూరి గణేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పీసరి కిషన్, కార్యదర్శిగా అల్లూరి రవీందర్ రెడ్డి, కోశాధికారిగా నల్ల సంజీవ రెడ్డి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భముగా నూతన అధ్యక్షుడు అల్లూరి గణేష్ రెడ్డి మాట్లాడుతూ.. యూత్ సభ్యుల సహకారంతో సమాజంలో సామాజిక సేవలు చేస్తామని, అలాగే యూత్ అభివృద్దికి కృషి చేస్తామన్నారు. నూతన కార్యవర్గం ప్రతి సంవత్సరం డిసెంబర్ 01వ తారీఖున లాటరీ ద్వారా ఎన్నుకుంటమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి రూరల్ ప్రభాత వార్త.

పెద్దపల్లి మండలంలోని సబ్బితం గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, వార్డు సభ్యుడు, తండ్రి ఉప్పరి రాజయ్య మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వారి కుటుంబానికి సానుభూతి తెలిపి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూర్ ఎన్‌కౌంటర్‌కు పాతికేళ్లు

## దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎన్‌కౌంటర్

## అగ్రనేతల ఎన్‌కౌంటర్‌తో ఏకమైన విప్లవసంస్థలు

## పీపుల్స్‌వార్ నుండి మావోయిస్టులుగా రూపాంతరం

## నేటి నుండి పిఎల్‌జిఏ వారోత్సవాలు

## అటవీప్రాంతాల్లో జల్లెడ పడుతున్న పోలీసులు

మంథని - ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆనాటి పీపుల్స్‌వార్ అగ్రనేతలు చనిపోయిన కొయ్యూర్ ఎన్‌కౌంటర్ జరిగి నేటికి సరిగ్గా పాతిక సంవత్సరాలు గడుస్తుంది. పాతిక సంవత్సరాలుపూర్తి అయినా ఈ ఎన్‌కౌంటర్‌ను అటు మావోయిస్టులు, ఇటు పోలీసులు ప్రజలు మరిచి పోలేకపోతున్నారు. 1992 డిసెంబర్ 2 తెల్లవారు జామున కొయ్యూర్ పరిసర ప్రాంతాల్లో ఎన్‌కౌంటర్ జరిగిందని తొలుత సమాచారం బయటి వచ్చిన అప్పటికే రాష్ట్రస్థాయి పోలీసులు పోలీసు బలగాలు కొయ్యూర్‌కు చేరుకుంటున్నాయి అసలు ఎన్‌కౌంటర్‌లో చనిపోయింది ఎవరు అనే విషయం అప్పటి వరకు పోలీసులు లీక్ చేయలేదు. ఒక పక్క మీడియా ప్రతినిదులను సంఘటన ప్రాంతానికి రానవ్వటం లేదు. మద్యాహ్నం వరకు పోలీసు శాఖ డిజిపి సైతం కొయ్యూర్‌కు చేరుకున్నారు సాయంత్రానికి పీపుల్స్‌వార్ అగ్రనేతలు ఎన్‌కౌంటర్ అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన వారిలో ఆనాటి పీపుల్స్‌వార్ అగ్రనేతలు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు నల్లా ఆదిరెడ్డి, ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి అనాటి ఉత్తర తెలింగాణ కార్యదర్శి శీలం నరేష్‌తో పాటు మరొకరు మంథని నియోజకవర్గంలోని కొయ్యూర్ అటవీప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. 1999 డిసెంబర్ 2వ తేదీన జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌తో పీపుల్స్‌వార్ అగ్రనేతలు ప్రానాలు కోల్పోయారు. ఈ సంఘటన ఆనాడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆనాటి ఎన్‌కౌంటర్‌పై అనేక అనుమానాలను పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సల్స్ వ్యక్తం చేశారు. పీపుల్స్‌వార్ అగ్రనేతలను బెంగుళూర్‌లో పట్టుకొని ఇక్కడికి తీసుకవచ్చి ఎన్‌కౌంటర్‌తో హతమార్చారని పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సల్స్ ప్రకటించారు.ఒకే సారి ముగ్గురు అగ్రనేతలను పీపుల్ స్వార్ గ్రూప్ నక్సల్స్ కొల్పోవటంతో పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సల్స్ డోలాయమానంతో పడిపోయి అప్పటికే దేశవ్యాప్తంగా మావోయిస్టులు తమ పోరాటం చేస్తుండటంతో మావోయిస్టులతో చర్చలు జరిపిన అనంతరం పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సల్స్‌ను మావోయిస్టులో విలీనం చేశారు. ఇదే క్రమంలో డిసెంబర్ 2 నుండి వారం రోజుల పాటు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ని ఏర్పాటు చేసి పిఎల్‌జిఏ పేరుతో వారోత్సవాలను ప్రకటించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 2 నుండి 8 వరకు పిఎల్‌జిఏ వారోత్సవాలు జరుగుతాయి.

**- పిఎల్‌జిఏ వారోత్సవాలతో అప్రమత్తమైన పోలీసులు**

ఆనాటి పీపుల్స్‌వార్ అగ్రనేతలు నల్లా ఆదిరెడ్డి, ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి, శీలం నరేశ్‌ల ఎన్‌కౌంటర్‌కు నిరసనగా డిసెంబర్ 2 నుండి 8 వరకు మావోయిస్టులు వారోత స్వాలు జరుపుకోవాలని పిలుపునివ్వటంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తూర్పు ప్రాంతమైన మంథని నియోజకవర్గం అటవీ ప్రాంతంలోని గోదావరి, మానేరు. ప్రాణహిత పరిసరాల్లోని అటవీ ప్రాంతాల్లో పోలీసుల కూంబింగ్ నిర్వహిస్తున్నారు. అదేవిధంగా అటవీప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తు జల్లెడ పడుతున్నారు. మంథని నియోజకవర్గం అవతలి వైపున ఒకపక్క మహారాష్ట్ర, మరోపర్క చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల అటవీ ప్రాంతం ఉండటంతో పాటు అక్కడ మావోయిస్టుల కార్యకలాపాలు జోరుగా సాగుతుండటంతో వాటి ప్రబావం మంథని నియోజకవర్గంపైన కూడ పడే అవకాశాలు ఉంటాయని సరిహద్దు అటవీప్రాంతాల్లో పోలీసు బలగాలు అణువణువు గాలిస్తున్నారు. మంథని నియోజకవర్గంలో ప్రస్తుతం మావోయిస్టుల ప్రభావం అంతగా లేకున్నా అప్పుడప్పుడు వారు ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తుండటంతో పోలీసులు మరింత అ ప్రమత్తమైయ్యారు. కొయ్యూర్ ఎన్‌కౌంటర్ జరిగి 25 సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో మావోయిస్టులు ఈ ప్రాంతంలో సంస్మరణ సభలు కాని ఎద్దైన హింసాత్మక సంఘటనలకు పాల్పడే అవకాశాలు లేకపోలేదని ఇంటలీజెన్స్ సమావారంతో పోలలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఉమ్మడి కరీంగనర్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన పోలీసు బలగాలతో గాలింపులు చేపట్టారు. ఇదిలా ఉండగా కొయ్యూర్ ఎన్‌కౌంటర్ జరిగిన సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం మావోయిస్టులునిర్వహించే పిఎల్‌జిఏ వారోత్సవాల సందర్భంగా మావోయిస్టులు హింసాత్మక సంఘటనలకు పాల్పడటం అనవాయితీ మారింది. కొయ్యూర్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన పీపుల్స్‌వార్ అగ్రనేతలకు స్మారకంగా మావోయిస్టులు ఉమ్మడి కమాన్‌పూర్ మండలం బేగంపేట గ్రామంలో స్మారకస్తూపం నిర్మించారు. మావోయిస్టు అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించి 25 ఏండ్లు గడుస్తున్న తరుణంలో మావోయిస్టులు ఏలాంటి హింసాత్మక సంఘటనలకు పాల్పడుతారోనని మంథని నియోజకవర్గం ప్రజలు భయపడుతున్నారు.





## కోడి పందెలా స్థావరంపై టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడి

### - ఏడుగురు పందెం రాయుళ్ల అరెస్ట్

### - పరారీలో మరికొందరు

### - 13 పందెం కోళ్లు, 60 కత్తులు, 5ముబైల్స్, రూ.6530 నగదు స్వాధీనం

పెద్దపల్లి జిల్లా క్రైం, ప్రభాతవార్త.

పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందెలా స్థావరంపై టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడులు నిర్వహించింది. కాపులపల్లి గ్రామ శివారులో రహస్యంగా డబ్బులు పందెంగా పెట్టి కొంత మంది పందెం రాయుళ్ల పందెం కోళ్లతో పందెలకు పాల్పడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ రాజేష్, సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. పందెం పెట్టుకొని కోడి పందెలు ఆడుతున్న ఏడుగురు నిందితులను ఈ దాడిలో పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో రాగినేడుకు చెందిన తాళ్ల రాములు, యాదగిరి అనిల్, పాలకుర్తికి చెందిన రావుల మధునయ్య, కొత్తపల్లికి చెందిన బి.వెంకటేష్, బ్రహ్మణపల్లికి చెందిన మూల మహేందర్, సుల్తానాబాద్‌కు చెందిన బుడగడ్డ నర్సయ్య, మైదంపల్లి రవితేజలున్నట్లు తెలిపారు. మరికొంత మంది పరారీలో ఉన్నట్లు తెలిపారు. కాగా పట్టుబడ్డ వారి నుంచి 13 పందెం కోళ్లు, 60 కత్తులు, 5ముబైల్స్, రూ.6530 నగదు స్వాధీనం స్వాధీనం చేసుకోవడం జరిగిందని, తదుపరి విచారణ నిమిత్తం వీరిని పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.



## క్రీడాకారులు అంటే నాకు ప్రాణం....

### -- నేను క్రికెట్ ఆడే రోజులు మళ్ళీ గుర్తుకొస్తున్నాయి

### -- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్, ప్రభాత వార్త:

క్రీడాకారులు అంటే తనకు ప్రాణం అని, క్రీడలు తన గుండెకాయ అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు బహుమతి ప్రధాన ఉత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని 10 జిల్లాల నుండి 20 హాకీ జట్లు పాల్గొనగా ఆదివారం ఫైనల్ పోటీలు జరిగాయి. ఫైనల్ లో కరీంనగర్ బాలికల జట్టు, ఆదిలాబాద్ బాలుర జట్టు విజేతలుగా నిలిచాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... హుజురాబాద్ క్రీడాకారుల కోసం ఎంతో ఆలోచించి తెలంగాణ తొలి సిఎం కేసీఆర్‌ను ఒప్పించి పది కోట్లు తీసుకువచ్చానని అన్నారు. 10 కోట్ల రూపాయలకు టెండర్ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మినీ స్టేడియం కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రౌండ్ ఏర్పాటుకు అడ్డుకుందని, అభివృద్ధిని అడ్డుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏం వస్తుందో అర్థం కావడం లేదన్నారు. తాను ఒక క్రీడాకారునిగా అయినందుకు హుజురాబాద్ లో కూడా ఎంతో మంది క్రీడాకారులు ఎదగాలని ఉద్దేశ్యంతో మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేసేందుకు సకల ప్రయత్నాలు చేసినప్పటికి కాంగ్రెస్ అడ్డుకుంటుందన్నారు. తన మీద కోపం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే జైల్లో పెట్టిన పర్వలేదని, పేదవాడి జోలికి వస్తే ఊరుకునేది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏదైనా కోపం ఉంటే తన మీద తీర్చుకోవాలని తప్ప క్రీడాకారుల మీద కాదన్నారు. కొంత మంది జోకర్లు 10 కోట్ల రూపాయలను తాను తీసుకువస్తే కేవలం 10 లక్షలు ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. గ్రౌండ్ కు కేటాయించింది 10 లక్షలు కాదని 10 కోట్లను గుర్తించాలన్నారు. మినీ స్టేడియం కు అన్ని విధాల టెండర్ అయినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం పని ఎందుకు ఆపుతుందో చెప్పాలని అన్నారు. కొంత మంది జోకర్లు వాకింగ్ ట్రాక్ కోసం పది లక్షల కేటాయించామని చంకలు గుద్దుకుంటున్నారని, బిఆర్ఎస్ హయంలో వాకింగ్ ట్రాక్ కోసం రెండు కోట్లు కేటాయించామని అన్నారు. హుజురాబాద్ లో అద్భుతమైన గ్రౌండ్ ఏర్పాటు చేయాలని, తాను కన్న కలలన్ని కాంగ్రెస్ పార్టీ నీళ్ళు చల్లిందని అన్నారు. ప్రతి క్రీడాకారునికి అన్న అంటే నేనున్నానని ఎప్పటికి స్పందిస్తానని హామీ ఇచ్చారు. హుజురాబాద్ లో కూడా హైడ్రా పేరుతో ప్రతాపవాడ, కింది వాడకు సంబంధించి పరిశీలన జరిగినట్లు తెలుస్తుందని, హైడ్రా పేరుతో ఏదైనా పేదవాడి ఇంటిని కూలగొట్టాలని ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా అధికారులు అత్యుత్సాహంతో పేదవాళ్ళ ఇండ్ల జోలికి వస్తే రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని విషయం మర్చిపోవద్దని అన్నారు. హైడ్రా పేరుతో అధికారులు మితిమిరితే తర్వాత వాడి డెడ్రా అవుతుందని హెచ్చరించారు. హైడ్రా పేరుతో పేదవాడి ఇంటికి వచ్చి బెదిరిస్తే ఒక్క ఫోన్ కాల్ చేస్తే ఏరాత్రి అయిన సరే వచ్చి మీతోనే అక్కడే పడుకుంటానని హామీ ఇచ్చారు. తన చిన్ననాటి నుంచి ఇదే మట్టి మైదానంలో ఆటలు ఆడుతున్నాం తప్ప టర్ఫ్ గ్రౌండ్ లో ఆడేది ఎప్పుడు అని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్ లోని ప్రతి క్రీడాకారుడు మినీ స్టేడియం కోసం ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజాప్రతినిధులను నిలదీయాలని అన్నారు. క్రీడాకారులంతా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. హాకీ జాతీయ క్రీడా అని దీంతో ఒలంపిక్స్ లో కూడా మెడల్ సాధించాలని ఆయన క్రీడాకారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ



మేయర్, ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్ళపల్లి శ్రీనివాస్, హాకీ కోచులతో పాటు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.



# కరీంనగర్ సాక్షిగా మీకోసమే నా జీవితం

## చట్టసభల్లో పట్టభద్రుల గొంతుకనవుత

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించండి

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

కరీంనగర్,ప్రభాత వార్త:

తనకు ఒక్క అవకాశం ఇస్తే, అన్ని వర్గాల తరఫున చట్టసభలో ప్రశ్నించే గొంతుకనవుతానని ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు..సమస్యలపై పోరాడే వ్యక్తులకే పట్టభద్రుల ఎన్నికల్లో పట్టం కట్టాలన్నారు... మీరే నా ధైర్యం,నన్ను కన్న కరీంనగర్ నేల తల్లి సాక్షిగా చెప్పుతున్నాను,మీ కోసమే ఇక తన జీవితమన్నారు.. ఆదివారం కరీంనగర్ లో అల్ఫోర్స్ జెన్ నెక్స్ మైదానం నుంచి కోర్టు చౌరస్తా , క్లాక్ టవర్ , కమాన్, బస్టాండ్, గీతాభవన్, మంకమ్మ తోట,రాంనగర్ మీదుగా యస్ఆర్ఆర్ కళాశాల మైదానం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కరీంనగర్ నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు..స్వామి వివేకానంద, భగత్ సింగ్ స్ఫూర్తితో, డా బి ఆర్ అంబేడ్కర్, మహాత్మా జ్యోతిరావుతులే, సావిత్రిబాయిపులే ఆశయసాధనకై, నా ప్రయాణం అంటూ ప్రారంభించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ... పట్టభద్రులంటే ఎవరికీ పట్టని ఓటర్లుగా, భద్రత లేని వ్యక్తులుగా తయారయ్యారన్నారు.. కనీసం సాధారణ ఓటరుకు ఉన్న గౌరవం కూడా ఈ ప్రభుత్వాలు, పార్టీలు పట్టభద్రులకు ఇవ్వడం లేదన్నారు..దానికి కారణం పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతు పటిష్టమైంది కాకపోవడమన్నారు.పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న వాళ్ళు ఎమ్మెల్సీ గా ఉండకపోవడమని చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల పేరిట అభ్యర్థులు కనీస ఎజెండాను కూడా ప్రకటించకపోవడం దురదృష్టకరమన్నారు..పట్టభద్రుల ఓట్లను అడిగే చాలమంది అభ్యర్థులకు పట్టభద్రులను తయారు చేసిన అనుభవం, వారికి ఉపాధి కల్పించే ముందుచూపు లేకపోవడం దౌర్భగ్యమన్నారు.. విద్యావేత్తగా రాణించాను : అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా నేను ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశానన్నారు..ఎంతో మంది పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించానని,వారి బాధలు విన్నాను,వారి సమస్యలు అర్థం చేసుకునాన్ననీ అన్నారు. కానీ ఇది సరిపోదు,నావరకు చేరుకోలేని వారు, నేను ఒక విద్యాసంస్థల యజమానిగా చేయలేని అనేక పరిష్కారాలు రాజకీయం ద్వారానే పరిష్కరించబడతాయనీ అర్థం అయిందన్నారు. ఈ సమస్యలకు సాధ్యమయ్యే మార్గమే పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రతినిధిగా శాసనమండలిలో అడుగుపెట్టి పట్టభద్రుల గొంతుకను వినిపించాలని నిర్ణయించుకున్నానని స్పష్టం చేశారు...అందుకే ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అందరి ఆశీర్వాదంతో పోటీ చేస్తున్నానని చెప్పారు.తెలంగాణ విద్యారంగ చరిత్రలో కరీంనగర్ ఒక పత్ర్యేక గుర్తింపు వచ్చే విధంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలలో భోధన ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు... విద్యా అంటే ఒక మార్కులే కాదు పిల్లలకు చక్కని క్రమశిక్షణ, విలువలతో కూడిన చదువుతో పాటు క్రీడల్లో కూడా అగ్రస్థానంలో రాణించేటట్లు చేసినటువంటి అనుభవం తనకు ఉందన్నారు. ఈ అనుభవంతోటే రాబోయే రోజుల్లో నిరుద్యోగ సమస్యలను పరిష్కరించగలనని విశ్వాసం ఉందన్నారు... అల్ఫోర్స్ విద్యాసంస్థలో చదివిన విద్యార్థులు వివిధ దేశాలల్లో, రాష్ట్రాలలో ఉన్నత హెదాలలో స్థిరపడడం ఒక విద్యాసంస్థల యజమానిగా చాల గర్వంకారణం అని తెలిపారు.. పట్టభద్రుల సమస్యలు విన్నాను: గత 3 నెలల నుండి ఎమ్మెల్సీ సెగ్మెంట్ పరిధిలో ఉన్నా 42 అసెంబ్లీ నియోజక వర్గాలు పర్యటించడం జరిగిందన్నారు.. ఈ క్రమంలో వేలాదిమంది విద్యావంతులను, నిరుద్యోగ యువతను, వివిధ రంగాలలో పనిచేస్తున్నా ప్రైవెట్, ప్రభుత్వ ఉద్యోగులను కలవడం జరిగింద`నమ్మరు..వాళ్ళు అనేక సమస్యలు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.సమస్యలను మాత్రమే చెప్పడం కాదు గత పాలకులు చేసిన మోసాలను కూడా చెప్పడం జరిగిందన్నారు.. సమస్యలను చెప్పడమే కాకుండా మీతో మేము ఉన్నామంటూ "విఎన్ ఆర్ టీమ్" ద్వారా లక్షాలాది మంది పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకొని సంపూర్ణమైన మద్దతూ తెలజేయడం జరిగిందన్నారు..ఇది సాధించిన తొలివిజయమన్నారు.. అత్యధిక ఎన్రోల్మెంట్స్ తో కరీంనగర్ అగ్రస్థానంలో నిలిపిన పట్టభద్రులందరికి నా అభినందనలు అని చెప్పారు. విఎన్ ఆర్ టీమ్ ద్వారా మొదటి దశలో దాదాపు 2 లక్షల పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయించడం జరిగిందన్నారు. సహకరించిన ప్రతిఒక్కరికి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని చెప్పారు..మీపై నమ్మకంతోనే ఎమ్మెల్సీగా పోటీచేయడానికి మీ ముందుకు వస్తున్నానని అన్నారు.. ఎందుకంటే గత 34 సంవత్సరాల నుండి మీ అందరిలో ఒక్కడిగా ఉంటూ మీ అందరి ఆశీర్వాదంతో కరీంనగర్ లోని ప్రతి కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరించాలని కోరుతున్నానని చెప్పారు.. అలాగే కొన్ని రోజులుగా చేస్తున్న పర్యటనలో ఎన్నో సమస్యలు. అభ్యర్థనలు విన్నాను, చూశానన్నారు . హామీ ఇస్తున్నా: ముఖ్యంగా గత 10 సంవత్సరాల్లో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు.. ఉత్తర తెలంగాణలో ఉన్న శాతావాహన, తెలంగాణ యూనివర్సిటీలను ఉస్మానియా యూనివర్సిటికి దీటుగా అభివృద్ధి చేయడంలో కృషిచేస్తానని తెలిపారు.. ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్నా వారందరికి హెల్త్ కార్డు సదుపాయం కల్పించడంలో పూర్తిగా సహకారం అందిస్తానని చెప్పారు.యూనివర్సిటిలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆదిలాబాద్లో ప్రత్యేక యూనివర్సిటి లేని కారణంగా విద్యార్థులు, విద్యాసంస్థలు అనేక సమస్యలు ఎదురుకుంటూన్నారని, అక్కడ యూనివర్సిటి ఏర్పాటు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.. జెన్టియు కొండగట్టుకు యూనివర్సిటి హెదా కల్పించడంలో కృషిచేస్తానన్నారు.. రెసిడెన్షియల్, గురుకుల ,మోడల్ స్కూల్ అధ్యాపకులకు 010 పద్దు ద్వారా వేతనాల చెల్లింపుకోసం కృషిచేస్తానని స్పష్టం చేశారు.. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న 4డిఎ లు ఇప్పించెందుకు కృషిచేస్తానని తెలిపారు. 317 జీవో ద్వారా ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.. వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలి చేయించెందుకు కృషి చేస్తానన్నారు.. ఫీజు రియింబర్స్మెంట్ సకాలంలో విడుదల కొరకు నావంతు కృషిచేస్తానని తెలిపారు. పోటి పరీక్షలకు సిద్దమోతున్న నిరుద్యోగ యువత కోసం ఉచిత యాప్ ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.. లైబ్రరీలకు సొంతభవనాలు, వాటి డిజిటలైజేషన్ ఏర్పాటుకు కృషిచేస్తానన్నారు.. లైబ్రరీలలో చదువుకుంటున్న నిరుద్యోగ యువతకు భోజన వసతితో పాటు మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు 24గంటలు లైబ్రరీ అందుబాటులో ఉంచుతూ,అందుకోసం ముగ్గురు గ్రంథాలయ నిర్వహకులను నియమించడం కోసం కృషిచేస్తానన్నారు.. కస్తూరిబా గాంధీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడం కోసం కృషిచేస్తానని చెప్పారు. 2వ తేది నుండి కరీంనగర్లో ఉచిత టెట్ కోచింగ్ ఇప్పించడం జరుగుతుందన్నారు.. రెసిడెన్షియల్ పాఠాశాలలో వార్డెన్ల నియమాకం కోసం కృషి చేస్తానని చెప్పారు.. కాంట్రాక్టు ఉద్యోగులకు ఒక నిర్దిష్టమైన వేతనాన్ని అమలు చేయుట కొరకు కృషిచేస్తాననీ అన్నారు.. ఎలాంటి స్వార్థం లేకుండా 35 సంవత్సరాల నుండి ఎంతో మందికి అనేక వ్యవస్థలకు, సంస్థలకు వివిధ రూపాలలో సహాయ సహకార అందించానన్నారు.. మూడు దశాబ్దాలుగా మీలో ఒక్కడిగా ఉన్నానన్నారు.. ఇంకో మూడు దశాబ్ధాలు కూడా రాజకీయాలకు అతీతంగా మీ కష్టాసుఖాలలో తోడు ఉండేవాడిని తానే అని తెలిపారు..









# కరీంనగర్ వార్త

## కాంగ్రెస్ పై కరీంనగర్ బిజెపి "చార్జిషీట్"

### కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు... అన్ గ్యారంటీ లు ..

### బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తుంది...

### బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలు, హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆదివారం కరీంనగర్ బిజెపి జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ పై చార్జిషీట్ విడుదల చేసింది . బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి చార్జి షీట్ విడుదల చేసి మాట్లాడారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమకు ద్రోహం చేసిందన్న ఆగ్రహం ప్రజల్లో తీవ్రంగా ఉందన్నారు. ప్రధానంగా



కాంగ్రెస్ అభయ హస్తం మేనిఫెస్టో లోని హామీలు, ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ దాటవేత ధోరణి అవలంబిస్తుందన్నారు.అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ మాట తప్పిందన్నారు..నేడు ఆరు గ్యారంటీలు అన్ గ్యారెంటీగా మారాయన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల కోసం గత 11 నెల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా మహిళలను మహాలక్ష్మి పథకంతో, రైతు భరోసాతో రైతులను, ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నిరుపేదలను, యువ వికాసంతో విద్యార్థిని విద్యార్థులను, చేయుత పథకంతో పెన్షన్ దారులను , ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని , కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజానీకాన్ని దారుణంగా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అంటేనే నయ వంచన, మోసం అనే భావన ఏర్పడిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై వ్యతిరేకతతో ఉంటే విజయోత్సవ సభలు నిర్వహించుకోవడం సిగ్గుచేటన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను , మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్నారు. చార్జిషీట్ విడుదలకు ముందు జిల్లా సభ్యత్వ నమోదుపై రివ్యూ సమావేశం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎర్రబెల్లి సంపత్ రావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, కన్నబోయిన ఓదెలు జిల్లా అధికార ప్రతి బొంతల కళ్యాణ్ చంద్ర , ఎడమ సత్యనారాయణ రెడ్డి , అలివేలు సమ్మి రెడ్డి , దండు కొమురయ్య, పుప్పాల రఘు, కరివేద మహిపాల్ రెడ్డి, దుబా ల శ్రీనివాస్, గౌతమ్ రెడ్డి , వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాల సింహ గర్జన మహా సభకు

## తరలిన మాల సంఘం నాయకులు.

మానకొండూర్ ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మానకొండూర్ మాల మహానాడు అధ్యక్షుడు బొల్లం వెంకటస్వామి అన్నారు. ఆదివారం మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన మాల సింహ గర్జన మహాసభకు మానకొండూరు మండల మాల సంఘం నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జెండా ఊపి బస్సు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ...వెనుకబాటుకు గురైన మాలలు, ఉప కులాల విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసేలా ఉన్న వర్గీకరణ సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు మాల సంఘం అధ్యక్షులు వేల్పుల రాములు, సంఘం సభ్యులు బొల్లం మల్లేశం, ఉండింటి అశోక్, తడకపెల్లి నారాయణ, ఉండింటి శాంసన్, గంజి శ్రీనివాస్, ఉండింటి ప్రశాంత్, బొల్లం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు జరిగే బిజెపి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

## -- మండల ఇంచార్జీ ఆకుల రాజేందర్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 3న బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బిజెపి జమ్మికుంట మండల ఇంచార్జీ ఆకుల రాజేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని, పేదలకు న్యాయం జరిగేదాకా బిజెపి పోరాటం ఆగదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాక్షస పాలన కొనసాగుతుందని, పేద ప్రజలకు న్యాయం చేసే ఏ ఒక్క పని చేయకుండా గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను అమలు చేయకుండా రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మారుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో బైక్ ర్యాలీ, బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ఈనెల మూడవ తారీకు ఉదయం వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామం నుండి జమ్మికుంట



మండలంలోని జగ్గయ్యపల్లి, మాచనపల్లి, కోరపల్లి, బిజిగిరిషరీఫ్, నాగంపేట నుండి ఇల్లందకుంట మండలంలోకి ప్రవేశిస్తుందని ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ బైక్ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జమ్మికుంట మండల ఇంచార్జీ ఆకుల రాజేందర్, మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, శక్తి కేంద్ర ఇంచార్జ్ గాజుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని గణపతి ఫంక్షన్ హాల్ లో ఆదివారం 1983 – 94 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆనాటి గురువులను పూలమాలలతో పాటు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆనాటి తరగతి గదిలోని జ్ఞాపకాలను విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అంతేకాకుండా వారి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని



సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఒరెం నటరాజ్, సుందర్, గెల్లు కొమురయ్య, మాడ రాజిరెడ్డి, ప్రస్తుత ఉపాధ్యాయులు మెట్టుల సమ్మయ్య, పోతుల రాజయ్య, ఒరెం రవీందర్, నసీరుద్దీన్, కుమారస్వామి, గెల్లు మల్లయ్య తో పాటు పాల్గొన్నారు.

# రైతు పండుగ లో ప్రభుత్వం కౌలు రైతులకు ఇచ్చిన రైతు భరోసా మాటేమిటి.

## -- తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాములు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో కౌలు రైతులకు సైతం భరోసా ఇస్తామని ప్రకటించిన మాటేమిటని తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాములు అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా పథకాన్ని అందిస్తామని, గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన కౌలు రైతులకు రైతు భరోసా ద్వారా ఎకరానికి రూ. 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ప్రజా పాలన 6 గ్యారంటీలలో కూడా కౌలు రైతులను జోడించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కౌలు రైతులకు తక్షణ న్యాయం చేయాలని, తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు.

## మంత్రులకు స్వాగతం పలికిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా క్రైం, ప్రభాతవార్త.



లక్ష మందితో 4న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి సబ్ స్టేషన్ వద్ద ప్రభుత్వం యువశక్తి బహిరంగ సభను నిర్వహించనుంది. ఈ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొనున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ ఏర్పాట్లను పరిశీలించేందుకు పెద్దపల్లికి ఆదివారం వచ్చారు. జిల్లా కలెక్టరేట్ హెలిపాడ్ వద్దకు ప్రత్యేక హెలికాప్టర్‌లో మంత్రుల బృందం చేరుకోగా, రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్‌లకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగంపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. తదనంతరం పెద్దపల్లి మండలం రంగంపల్లి సబ్ స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి సభాస్థలి ప్రాంగణాన్ని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్‌తో కలిసి పరిశీలించి, చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.

# నేటి నుండి నుండి శ్రీ దుబ్బ మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారంలో గల శ్రీ దుబ్బ మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం అవుతుంది. డిసెంబర్ 2 న సోమవారం ఉదయం తెల్లవారుజామున 4 గంటలకు దృష్టి కుంభం, పెద్ద పట్నం, స్వామివారి కళ్యాణం, రథం తిరుగుట జాతర ప్రారంభం అవుతుంది. జనవరి 14న మంగళవారం సంక్రాంతి కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి. ఫిబ్రవరి 26న బుధవారం మహా శివరాత్రి జాగారం, మార్చి 23న ఆదివారం పెద్ద పట్నం, మార్చి 30న ఆదివారం ఉగాది వేడుకలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు, విద్యుత్ మంచినీటి సౌకర్యం రవాణా సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## సిపిఎం జిల్లా కమిటి సభ్యునిగా శీలం అశోక్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యునిగా జమ్మికుంట పట్టణానికి చెందిన శీలం అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం పార్టీ జిల్లా పదవ మహాసభలు గత ఈనెల 29, 30 తేదిల్లో జిల్లా కేంద్రంలోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో జరిగాయి. చివరి రోజు జిల్లా నూతన కమిటిని ఎన్నుకోగా జిల్లా కమిటి సభ్యునిగా జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్ రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తనపై నమ్మకంతో జిల్లా కమిటి సభ్యునిగా రెండవసారి ఎంపిక చేసిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి, పార్టీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి క్రీడలు దోహదం

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి దోహద పడతాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రజా పాలన ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవాలో భాగంగా మొదటి రోజు సీఎం కప్ పోటీలను జిల్లా కేంద్రంలో ఆదివారం 2కే రన్ పోటీలు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ నుంచి బతుకమ్మ ఘాట్ దాకా 2కే రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అధికారులు విద్యార్థులు యువతతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల వేడుకలను ప్రభుత్వం పండగ వాతావరణం లో ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 2 కే రన్ నిర్వహించామని అన్నారు. 2కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను, యువతను కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు, యువత చదువుతోపాటు, ప్రతి రోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని పిలుపు నిచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. క్రీడాకారులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డీ.ఈ.ఓ. రమేష్ కుమార్,డీ.వై.ఎస్.ఓ. రాందాస్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య, పీ.డీలు, పీ.ఈ.టీ.లు, వాలీ బాల్ అకాడమీ క్రీడాకారులు,యువతీ యువకులు , ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, మహిళా సంఘాలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సెన్స్ ఆఫ్ డ్యూటీ క్యాంపెయిన్ వంటల పోటీ విజయవంతం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు మార్చి 5, 2024న ప్రారంభించిన ప్రాథమిక భద్రత తనిఖీ ప్రచారం, శిక్షణ పొందిన సిబ్బందిచే నిర్వహించబడే ఇంటింటికి తనిఖీల ద్వారా 12 కోట్ల కుటుంబాలను కవర్ చేయాలనే లక్ష్యంతో ఉంది. ఎల్పిజి ఇన్స్టాలేషన్లలో ఏవైనా భద్రతా ప్రమాదాల కోసం వినియోగదారులకు తనిఖీలు ఉచితం మరియు పాత పైపు లేదా ప్రామాణికం కాని పైపు యొక్క భర్తీ తగ్గింపు ధరతో చేయబడుతుంది. ప్రస్తుతానికి, 8 కోట్లకు పైగా గృహాలు తనిఖీ చేయబడ్డాయి, ఫలితంగా సుమారుగా 3.5 కోట్ల సురక్ష ఎల్ పి జి పైపులు మార్చబడ్డాయి."మన వంటగది, మన బాధ్యత" అనే థీమ్తో వంట పోటీని 1 డిసెంబర్ 2024న పద్మనాయక కళ్యాణ మండపం జగిత్యాలలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు విజయవంతంగా నిర్వహించాయి. 1. జామున రాణి 2 ద్వి. రజిత 3 ద్వి. గీతికా సహా న్యాయమూర్తుల ప్యానెల్ ఎల్ పి జి భద్రత, వంట లనాణ్యత, ప్రదర్శన మరియు శుభ్రత వంటి ప్రమాణాలపై పాల్గొనేవారిని అంచనా వేసింది. పోటీలో విజేతలు: 1వ స్థానం: జ్యోతిర్మయి శృతి 2వ స్థానం: లహరి మమత 3వ స్థానం: దివ్య ప్రతి భఈవెంట్ 2 గంటలకు ద్వారా ముగిసింది. రోజువారీ వంటలో బాధ్యతాయుతమైన ఎల్ పి జి వినియోగం యొక్క ప్రాముఖ్యత గురించి పాలమరియు శాశ్వత ప్రభావాన్ని చూపుతుంది. విజయవంతం చేసినందుకు మరియు భద్రత మరియు అవగాహ నప్రోత్స హించే ప్రచారం యొక్క మిషన్కు సహకరించినందుకు నిర్వాహకులు, పాల్గొనేవారు, న్యాయమూర్తులు హాజరైన వా రధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెండింగ్‌లో ఉన్న అనేక హక్కులను సాధించాం

**- కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న అనేక కార్మిక హక్కులను ఐఎన్‌టియుసి సాధించిందని రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. శనివారం యైటింక్లయిన ్కాలనీలోని భవానీ గార్డెన్స్‌లో ఐఎన్‌టియుసి ఆర్జీ 2 జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ కార్మికుల సమష్టి కృషి ఫలితంగా ఎన్నడూ లేని విధంగా సింగరేణి అత్యధిక ఉత్పత్తి, లాభాలను సాధించిందని అన్నారు. డిపెండెంగ్ ఉద్యోగుల వయోపరిమితి 30-40 ఏళ్ల పెంపు, రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, 800 మెగవాట్ల పవర్ ప్లాంట్, ఒడిసాలో నైని ప్రాజెక్ట్ నిర్మాణం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు, కోటి రూపాయల ప్రమాద బీమా, స్థానికులకే 80శాతం ఉద్యోగాలు, సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం, బిసి లైజనింగ్ ఆఫీసర్ నియామకం ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టామని, గతంలో కన్నా ఎక్కువ 796 కోట్ల లాభాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. అలాగే భవిష్యత్‌లో రామగుండంలో 1000 క్వార్టర్లతో గేటెడ్ కమ్యూనిటీ తరహా నిర్మాణాలు చేపడుతామని, పెర్క్స్ మీద ఐటి మినహాయింపు, సొంతింటి కల నెరవేరుస్తామని అన్నారు. ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆర్జీ 2 నుంచి 400 మంది హాజరు కాగా, నాయకులు నరసింహ రెడ్డి, ధర్మపురి, వంగ లక్ష్మీపతి గౌడ్, అక్రమ్, వికాస్ కుమార్ యాదవ్, వడ్డెపల్లి దాస్ పాల్గొన్నారు.

# వేతనాల పెంపుపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

**- సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుపై 4న పెద్దపల్లిలో పర్యటించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్దిష్టమైన ప్రకటన చేయాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని సిఐటియు కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నెల రోజుల్లో కాంట్రాకు ట కార్మికుల వేతనాలు పెంచుతామని ప్రకటిం చారని, అధికారంలోకి వచ్చి డిసెంబర్ 9వ తేదీ నాటికి ఏడాది కాలం పూర్తవుతుందని, ఇప్పటి వరకు కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఎందుకు పెంచలేదని, ఎప్పుడు పెంచుతారని, ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. 4న ముఖ్యమంత్రి సభలో ప్రభుత్వం వైపు నుంచి ప్రకటన రాకపోతే కోల్‌బెల్ట్ ప్రాంతంలోని ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాల యాలను కాంట్రాక్టు కార్మికుల పోరాట కేంద్రా లుగా మార్చుతామని, ఎమ్మెల్యేల పర్యటనలు ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. కాంట్రాక్టు



కార్మికుల ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకొని వేతనాలు పెంచాలని, లేదంటే భవిష్యత్ పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.బ్రహ్మచారి, ఉల్లి మొగిలి, రాజన్న, శారద, మహేందర్, శేఖర్, శారద, రాజేశం, పెద్ది లచ్చన్న, వి.రవి, ఎ.రామన్న, కృష్ణమాచారి,

# విద్యతోనే సమాజాన్ని ముందుకు తీసుకుపోవచ్చు

**-ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ**
**-రాజకీయ ఓట్లు వేరు ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు వేరు**

పెద్దపల్లి ప్రభాతవార్త:

విద్యతోనే సమాజాన్ని ముందుకు తీసుకపోవచ్చని కరీంనగర్ ,మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరి కృష్ణ అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్ లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ సమస్యలను శాసనమండలిలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎమ్మెల్సీ ముఖ్య భూమిక పోషిస్తాడని కానీ ప్రస్తుత తరుణంలో ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన వారిని ఎమ్మెల్సీ ఎన్నికలలో నిలబెడుతున్నారని ఆరోపించారు. గ్రాడ్యుయేట్ చేసిన వారికే ఉద్యోగ, నిరుద్యోగ సమస్యలు తెలుస్తాయని వారే శాసనమండలిలో పోరాడుతారని అన్నారు. ఇప్పటివరకు ఎవరు ఏ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లలేదని అన్నారు. తనను గెలిపిస్తే అందరికీ అందు బాటులో ఉంటానని రాజకీయ నాయకుడిగా మాత్రం పనిచేయనని , తాను రాసిన పుస్తకాలు



చదివి ఎంతోమంది యువకులు, మహిళలు ఆయా ఉద్యోగాలు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్స్, బీసీ సంఘం నాయకులు మల్లేశం యాదవ్, అజయ్, రాజ్ కుమార్, మనోజ్, రవి, రాజన్న, తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయి వ్యాసరచన పోటీలు

ప్రభాతవార్త ఎలిగేడు:

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు పోటీల్లో 22 మంది విద్యార్థులు పాల్గొనగా జడ్పీహెచ్ఎస్ సుల్తాన్పూర్ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ఈ ప్రణీత ప్రథమ బహుమతి సాధించింది ద్వితీయ బహుమతి ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని కోడూరి సాహిత్య జెడ్పిహెచ్ఎస్ పాఠశాల సుల్తాన్పూర్ విద్యార్థిని డి శ్రీలేఖ తృతీయ బహుమతి గెలుపొందారు విజేతలకు కాంప్లెక్స్ హెచ్ఎం గంద్ర దేవేందర్రావు బహుమతులను అందజేశాడు ఈ కార్యక్రమంలో సుల్తాన్పూర్ ఇన్చార్జి హెచ్ఎం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు అమరేందర్ ఓం ప్రకాష్లు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు



# ఇదారె అదబె ఇస్లామీ ముషాయిరా, కవి సమ్మేళనం విజయవంతం

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



ఇదారే అదబె ఇస్లామీ, పెద్దపల్లి ఆధ్వ ర్యంలో ఎంబి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శనివారం రాత్రి నిర్వహించిన ముషాయిరా కవి సమ్మేళనం విజయవం తంగా ముగి సింది. ఈ కార్య క్రమం లో అనస్ నబీల్, ఫరీద్ మూ నీస్, అన్వర్ షాక్, లయఖ్ వార్సి వంటి ప్రముఖ కవులు పాల్గొని, తమ హృదయాన్ని హత్తుకునే కవితలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని పెద్దపెల్లి అధ్యక్షులు మతినుద్దీన్ తెలిపారు. సమాజ హితమైన భావోద్వేగభరితమైన కవితలు ప్రేక్షకుల హృదయాలను అలరించి, ఓ మధురమైన సాహిత్యానికి, ఉర్దూ సంస్కృతికి ఒక గొప్ప వేడుకగా నిలిచిందని, కళాత్మక ప్రదర్శనకు మరియు సాంస్కృతిక ఐక్యతకు పెద్దపల్లి వేదిక అయ్యిందన్నారు. ఈ సందర్భంగా, ఇదారె అదబె ఇస్లామీ, పరిపూర్ణం చేసిన ప్రతిభా వంతులైన కవులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలతో పాటు పెద్దపెల్లి మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



# ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

**- టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




ఐక్య ఉద్యమాలతోనే సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కాం మవుతాయని ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (టిజిఎల్‌బికెఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ ఆర్జీ 2 డివిజన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఎన్నికలు జరిగి సంవత్సరం గడుస్తున్న కార్మికుల సమస్యలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. మొన్న జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో సమస్యలు పరిష్కారమవుతాయని ఎదురు చూసిన కార్మికులకు నిరాశ మిగిలిందని, ఈ స్ట్రక్చర్ సమావేశంలో ఎలాంటి పురోగతి జరగలేదని అన్నారు. గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దీర్ఘకాలిక ప్రణాళిక బద్ధమైన ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఈ.నరేష్, బి.అశోక్, కొల్లూరి తిరుపతి, ఎ.చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాజయ్య, రవి కుమార్, రాజు, రాజనర్సు తదితరులున్నారు.

# ప్రజా పాలన ప్రజావిజయోత్సవాలు

పెద్దపల్లి రూరల్ ప్రభాత వార్త:



జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను ఆదివారం ఉదయం 2 కె రన్ పెద్దపల్లి జిల్లా కోర్టు రంగంపల్లి నుండి కమాన్ మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అక్కపాక సురేష్, జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి హనుమంతు జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంట్ సురేందర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి షఫీ యుద్దీన్ ,జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీధర్, బిసి హాస్టల్ 1 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అంజయ్య, జిల్లా పాఠశాలల క్రీడా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొమరోజు శ్రీనివాస్, బి.సి.హాస్టల్ లోని యువ కులు పీ.డీ.లు ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ప్రజాపాలన విజయోత్సవ సంబురాల్లో భాగంగా ఆదివారం రామగిరి మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదటి, రెండవ, మూడవ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎ.కొమురయ్య బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి కె.మమత తదితరులున్నారు.

# కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న సినీ హీరో శ్రీకాంత్





మల్యాల/ప్రభాత వార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని ఆదివారం ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ , సినీ నిర్మాత విజయ్ లు దర్శించు కున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు వారికి సాంప్ర దాయం రీతిలో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ ఈవో రామకృష్ణారావు శ్రీ స్వామి వారి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందించారు, అనంతరం సినీ హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, కొండగట్టు ఆంజనేయ స్వామివారిని దర్శించు కోవడం చాలా సంతోషంగా ఉందని, ఆయన అనుగ్రహంతో చాలా మంచి జరుగుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు, కార్యక్రమంలో ఆలయ ఈవో అంజయ్య సూపరిడెంట్ హరిహరనాథ్ సునీల్ ప్రధాన అర్చకులు రామకృష్ణ ఉపరిత అర్చకులు చిరంజీవి చంద్రశేఖర్ ఆలయ ఇన్స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు

చొప్పదండి వార్త

# సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త** ప్రజా పాలనల విజయోత్సవాల సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల నాలుగున నిర్వహించే సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్‌అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సన్నాహ సమావేశంలో కార్యకర్తలతో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి కార్యకర్త అధిష్ఠానం పిలుపుమేరకు పనిచేయాలని సూచించారు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని అన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని పేర్కొ న్నారు ప్రతి కార్యకర్త పెద్దపల్లి లో నిర్వహించే సీఎం పర్యటనకు తరలి రావాలని కోరారు చొప్పదండి మండలం నుండి స్వచ్ఛందంగా కార్యకర్తలతో పాటు ప్రజలు హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు కౌన్సిలర్లు కొట్టె అశోక్ పెరు మండ్ల మానస గంగయ్య గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు పెరుమాండ్ల రవి ఇటీవల అకాల మరణం చెందగా బాధిత కుటుంబానికి గౌడ యువజన సంఘం సభ్యులు రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. పొడాల శ్రీనివాస్, పొడాల సతీష్ 25 కేజీల చొప్పున బియ్యం అందించారు. గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్య, గౌడ యువజన సంఘం నాయకులు బూరుగు నరేష్ ,బూరుగు శ్రీనివాస్, బూరుగు శ్రీనాథ్, పవుడాల శ్రీనివాస్, కట్ల రాజు, గుర్రం సాయి ,పూదరి మధు తదితరులు పాల్గొన్నారు.

# సింహ గర్జనకు తరలిన మాలలు

చొప్పదండి ప్రభాతవార్త

హైదరాబాదులో నిర్వహించిన మాలల సింహగర్జనకు చొప్పదండి మండలం నుండి మాల సామాజిక వర్గం సోదరులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి మోహన్ ఆధ్వర్యంలో మాలలు అధిక సంఖ్యలో మాల సింహగర్జనకు తరలి వెళ్లారు ఈ మేరకు 15 బస్సులలో తరలి వెళ్లారు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో జెండా ఊపి ప్రారంభించారు సుమారు 1000 మందికి పైగా సింహ గర్జనకు తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అధ్యక్షులు బాధ్యులు పాల్గొన్నారు

# రోడ్డుపై వరదల ప్రవహిస్తున్న మిషన్ భగీరథ నీరు

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల క్రాస్ రోడ్డు నుండి మండల కేంద్రానికి వెళ్లే దారిలో మిషన్ భగీరథ నీరు వరదలా పారుతున్న సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, రామన్నపేట గ్రామ పరిధిలో గల కాలనీలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజ్ వల్ల తరచూ నీరు వరదలా ప్రవహించి కాలనీతోపాటు, ప్రధాన మార్గంలో నీటి ప్రవాహం వల్ల రాకపోక లకు ఇబ్బంది కలిగినప్పటికీ సంబంధిత పంచాయతీ కార్యదర్శి తో పాటు సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించు కోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, దీనివల్ల మల్యాల క్రాస్ రోడ్డు నుండి మల్యాల మండల కేంద్రానికి వెళ్లే దారిలో బురద మ యం కావడంతో పాటు కాలనీలో నడవడానికి వీలు లేకుండా బుర్రమయం అయినట్లు స్థానికులు తెలిపారు, వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీటిని సం రక్షించడంతో పాటు, లీకేజీ కాకుండా చర్యలుచేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

# ప్రభుత్వ పాఠశాల ముందు పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం



**మల్యాలప్రభాతవార్త** మల్యాల మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ సమీపంలో గల ఒడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాల వద్ద గల చింత చెట్టు పైనుండి విద్యుత్ లైన్లు విద్యార్థులకు ప్రమాదకరంగా మారాయి, ఈ చెట్టు లోనే విద్యుత్ లైన్లు ఉండడంతో విద్యార్థులు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నట్లు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు, ఈ విషయ మై విద్యుత్ అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని వడ్డెర కాలనీవాసులు కోరారు

# కొండన్నపల్లి లో అయ్యప్పస్వామి మహా పడి పూజా



**గంగాధర,ప్రభాతవార్త** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్న పల్లి గ్రామం లో శ్రీ రెడ్ల శ్రీనివాస్ జామున గారి గృహం నందు అయ్యప్ప పాడునేట్టబడి మహా పడి పూజా కార్యక్రమన్ని అయ్యప్ప గురుస్వామి శ్రీ కల్వకోట శ్రీనివాస్ రావు శ్రీ హరి శర్మ వారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి కీ ఫలా పంచామృతాలు తో అభిషేకం పూజలు చేయడం జరిగింది మండల కేంద్రం లోని అయ్యప్ప స్వాములు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# మల్లికార్జున్ రెడ్డికి మిలియనీర్ ఫార్మర్ అవార్డు

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి మండల పరిధిలోని దేశాయిపేట గ్రామానికి చెందిన జాతీయ ఉత్తమ రైతు మల్లికార్జున్ రెడ్డికి మిలియనీర్ ఫార్మర్ అవార్డు లభిం చింది ఆయనతోపాటు రామడుగు మండల లోనిఅభ్యుదయ రైతులు రామ చంద్రా రెడ్డి కి మిలియనీర్ ఫార్మర్ అవార్డు లభించింది. కేవికే వారు కృషి జాగరన్ వారికి పంపించగా ఈ అవార్డు లభించింది ఈ అవార్డును జాతీయ వ్యవసాయ మాస పత్రిక కృషి జాగరణ్ వారు జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, పూస లోఈ డిసెంబర్ 23 వ తేది లలో నిర్వహించే కిసాన్ సమ్మేళనంలో అందజేస్తారు. కేంద్రమంత్రుల సమక్షంలో అందచేస్తారు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో ఘనంగా దీపోత్సవం

**మల్యాలప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి రోజు సందర్భంగా ఆదివారం ఘనంగా దీపోత్సవం నిర్వహించారు, అంతేకాకుండా ప్రజా పాలన ప్రజా విజయోత్సవం సందర్భంగా ఆలయంలో విష్ణు సహస్ర పారాయణం హనుమాన్ చాలీసా దేవస్థానం ఆగమ పాఠశాల విద్యార్థులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేద పండితులు ఘనంగా నిర్వహించారు, కార్య క్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి రామకృష్ణ రావు తో పాటు అధికారులు అర్చకులు పాల్గొన్నారు



వార్త కథనానికి స్పందన

# కొనరావుపేటకు 108 అంబులెన్స్ కేటాయింపు

కొనరావుపేట, ప్రభాతవార్త.



'108 సేవలకు నోచుకొని కొనరావుపేట ప్రజలు' అనే శీర్షికన ఈ నెల 30న వార్త జాతీయ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. మరో సంజీవనిగా పేరుగాంచిన 108 అంబులెన్స్ సేవలకు కొనరావుపేట మండల ప్రజలు పూర్తి నోచుకోక పోవడం, మారుమూల ప్రాంతం కావడం, భౌగోళికంగా విస్తీర్ణంలో పెద్ద మండలం అయినప్పటికీ 108 అంబులెన్స్‌ను



108 సేవలకు నోచుకోని
కొనరావుపేట ప్రజలు
ఏళ్ల తరబడి ఇబ్బందులు
కొనరావుపేట, ప్రభాతవార్త: మరో సంజీవనిగా పేరుగాంచిన 108 అంబులెన్స్ సేవలకు కొనరావుపేట

ప్రభుత్వం కేటాయించకపోవడంతో ప్రజలు ఆపద సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనడం, ప్రభుత్వాలు, పాలకులు మారిన మండలానికి 108 అంబులెన్స్ కేటాయించకపోవడంతో మండలంలోని 28 గ్రామాల ప్రజలు ఏళ్ల తరబడి ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, దీంతో వార్తలో కథనం ప్రచూరించడం జరిగింది. దీనిపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి ప్రభుత్వ పరంగా కొనరావుపేట మండలానికి 108 అంబులెన్స్‌ను కేటాయించారు. ఈ సందర్భంగా వార్తతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజల ఆరోగ్యాలకు పెద్ద పీట వేయడం జరుగుతుందని, వేములవాడ నియోజక వర్గంలో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని, కొనరావుపేట మండల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లేందుకు పడుతున్న ఇబ్బందుల నేపథ్యంలో 108 అంబులెన్స్‌ను మంజూరు చేసి, ఇక నుంచి సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షల మేరకు పాలన కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. కాగా 108 సేవలు అందుబాటులో లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులకు గురయ్యామని, వార్తలో కథనాన్ని ప్రచూరించడంతో ప్రభుత్వం కొనరావుపేట మండలానికి 108 అంబులెన్స్‌ను కేటాయించి సేవలు ప్రారంభించనుడటం పట్ల వార్తకు ఈ సందర్భంగా మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.




## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియామకం అయిన కనికరపు రాకేష్‌ను పట్టణ భీమేశ్వర మేదరి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి వైస్ చైర్మన్‌గా నియామకం అవడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమేశ్వర మేదరి సంఘం అధ్యక్షులు కనికరపు దేవయ్య, ప్రధాన కార్యదర్శి కనికరపు వెంకటేశం, ఉపాధ్యక్షులు కనికరపు అరవింద్, కోశాధికారి కనికరపు తిరుపతి, ప్రచార కార్యదర్శి కనికరపు అనిల్, కనికరపు రాజనర్సు, కనికరపు రాజయ్య, గుల్ల రాజయ్య, కనికరపు లచ్చయ్య, కనికరపు రవి, కనికరపు రాజశేఖర్ తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్‌లో



ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా జరిగింది. 1995-96 విద్యా సంవత్సరంలో 7వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 ఏళ్లు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. 30 మంది పూర్వే విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యా బుద్ధులు నేర్పిన గురువులు లక్ష్మణ్, సత్యనారాయణ, కృష్ణ మూర్తిలను ఘనంగా సన్మానించారు. దివంగుతైన పూర్వ విద్యార్థులు రాము, కొండల్ రెడ్డిల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ నివాళి అర్పించారు. ఆట పాటలతో పూర్వ విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు.

## విద్యార్థులకు వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని వేములవాడ రూరల్ మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీలను నిర్వహించారు. పునరుత్పాదక శక్తి అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను చేపట్టారు. సుమారు 120 మందికి పైగా విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల విద్యాధికారి లోకిని కిషన్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు రేగుల శ్రీనివాస్, కనపర్తి శ్రీనివాస్, మహేష్, సంతోష్, రమేష్, జీవన్, సురేష్, రేపాక రవి, దుస్ సంతోష్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వేములవాడ రూరల్ బిఆర్ఎస్ ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ బిఆర్ఎస్ ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు ఎడపల్లి విష్ణు, చెక్కపల్లి, బొల్లారం గ్రామాలకు చెందిన 50 మంది బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చిపార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. వారి వెంట మార్కెట్ కమిటి చైర్మన్ రొండి రాజు, డిసిసి ఉప అధ్యక్షుడు సాంగ స్వామి, రూరల్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, నాయకులు కరుణాకర్, ప్రవీణ్, మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తాం

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని సంక్షేమ వసతిగృహంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని రుద్రంగి ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ వసతి గృహాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల పాఠశాలలో ఫుడ్ కమిటీ ని ఏర్పాటు చేయగా ఇందులో భాగంగా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ అధికారిని విజయలక్ష్మి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాల్లో ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేశారు, కమిటీ సభ్యులతో కలిసి వార్డెన్ రవీంద్ర స్వామి విద్యార్థుల భోజనం కంటే ముందు భోజనం చేసి రుచిని చూసారు, ప్రతిరోజు విద్యార్థులకంటే ముందు కమిటీ సభ్యులు రుచి చూచిన అనంతరం విద్యార్థులకు వడ్డించడం జరుగుతుందన్నారు, రాష్ట్రంలో అక్కడక్కడ విద్యార్థులు భోజనంతో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ప్రభుత్వం ఫుడ్ కమిటీని ఏర్పాటుచేసి పర్యవేక్షణ బాధ్యత ఫుడ్ కమిటీ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు, విద్యార్థులకు న్యాన్యమైన భోజనం అందించడమేతమ ధ్యేయమన్నారు,

## మాలల సింహగర్జనకు తరలిన మాల మహానాడు నాయకులు

చందుర్తి, డిసెంబర్1 ప్రభాతవార్త :



హైదరాబాద్ లో ఆదివారం నిర్వహించిన మాలల సింహగర్జనకు చందుర్తి మండలం నుండి మాల మహానాడు సంఘం నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు బత్తుల కమలాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమానికి అండగా నిలవాలన్నారు. మాలలను అణిచివేయాలని చూస్తున్నారని విమర్శించారు. మాలల హక్కుల కోసం పోరాటం చేయవలసిన అవసరం ఎంతైన ఉందన్నారు., ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గంధం ప్రదీప్, నీరటి శ్రీనివాస్ బత్తుల ఉదయ్, ప్రభాకర్, మహిళలు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు సహ పాఠ్యాంశాలపై దృష్టి సారించాలి

చందుర్తి, డిసెంబర్ 1 ప్రభాత వార్త:



విద్యార్థులు సహ పాఠ్యాంశాలపై దృష్టి సారించాలని మండల విద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని ఉన్నత పాఠశాలల నుండి 70 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. తొమ్మిది మందిని ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలతో సమానంగా సహపాఠ్య అంశాల పైన దృష్టి సాధించాలన్నారు. మండలానికి, జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక మాసం చివరి రోజు కావంతో స్వామివారిని దర్శించుకొని రావిచెట్టు వద్ద మహిళలు భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించారు. దాదాపు 30వేల పైచిలుకు భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.

# ములుగు ఎన్‌కౌంటర్‌తో ఉల్కిపడ్డ మంథని అటవీప్రాంతం

**- మావోయిస్టులకు పిఎల్‌జిఏ వారోత్సవాలకు ముందే బారీ షాక్**

**- భయం గుప్పిట్లో మంథని నియోజకవర్గం**

మంథని - ప్రభాతవార్త

మావోయిస్టుల పిఎల్‌జిఏ వారోత్సవాలకు ఒకరోజు ముందే మావోయిస్టులకు భారీషాక్ తగిలింది. మంథని నియోజకవర్గం సరిహద్దు అటవీ ప్రాంతమై ములుగు జిల్లా ఏటూరునాగారం ఏజెన్సీ అటవీప్రాంతంలో ఆదివారం తెల్లవారు జామున జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు దళకమాండర్‌తో పాటు ఏడుగురు మావోయిస్టులు మృతిచెందటంతో ఒక్క సారిగా మంథని ప్రాంతంలోని అటవీ గ్రామాలు ఉల్కిపడ్డాయి. మావోయిస్టు అగ్రనేతల కొయ్యూర్ ఎన్‌కౌంటర్ జరిగి నేటికి 25 సంవత్సరాలు గడుగున్న నేపథ్యంలో డిసెంబర్ 2 నుండి 8 వరకు నిర్వహించే పిఎల్‌జిఏ వారోత్సవాల నేపథ్యంలో ఏప్పుడేం జరుగుతుందోనని మంథని ప్రాంత ప్రజలు భయం గుప్పిట్లో ఉన్న తరుణంలో ఒక రోజు ముందు మంథని సరిహద్దు ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరుగటంతో పాటు ఎన్‌కౌంటర్లో ఏకంగా దళకమాండర్‌తో పాటు ఏడుగురు మావోయిస్టులు మృతిచెందటంతో ఈ ప్రాంతం ఒక్కసారిగా వేడెక్కింది. నేటి నుండి పిఎల్‌జిఏ వారోత్సవాలు ఉండటంతో మావోయిస్టులు రెచ్చిపోయి ఏలాంటి హింసాత్మక సంఘటనలకు పాల్పడతారోనని మంథని ప్రాంత ప్రజలు భయపడుతున్నారు. ఆదివారం తెల్లవారు జామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో దళకమాండర్ ఈగోలపు మల్లయ్య అలియాస్ మదుతో పాటు టిఎస్‌సిఎం సెక్రటరీ కుర్సుం మంగు అలియాస్ భద్రు, ముస్సాకీ దేవల్, అలియాస్ కరుణాకర్, ముస్సాకీ జమున, జైసింగ్, కిషోర్‌తో పాటు మరొకరు మరణించారు.






# మాలల సింహ గర్జనకు తరలివెల్లిన నాయకులు

రామగిరి ప్రభాతవార్త:



మాలల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆదివారం హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన మాలల సింహ గర్జన బహిరంగ సభకు కమాన్ పూర్ మండల కేంద్రం నుండి మాల సంఘం నాయకులు తరలివెల్లారు. ముందుగా కమాన్ పూర్ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా నాయకులు మాటాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టిన ఎస్సీ వర్గీకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి పథకాల వారిగా లబ్ధిపొందిన (59) షెడ్యూల్ కులాల వారిగా వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. అలాగే వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలను కులాల వారిగా బహిర్గతం చేయాలని, రాష్టంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం 15 నుంచి 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సంక్షేమ ఫలాలు, దళిత బందు లబ్ధిదారుల జాబితాను కులాల వారిగా విడుదల చేయాలని, గురుకుల, ఓవర్సీస్ విద్యా రంగాల్లో లబ్ధిపొందిన మాల, మాదిగ ఉప కులాల వారిగా లెక్కలతో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. అలాగే మాలాల పలు న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరి రామస్వామి, పొనగంటి రాజనర్సు, గుర్రం లక్ష్మిమల్లు, అంబటి కనకయ్య, దాసరి రామచంద్రం, మట్ట నర్సయ్య, మట్ట రాజయ్య, భూపెల్లి మల్లేష్, దాసరి భీమయ్య, దాసరి గట్టయ్య, కూనమళ్ళ రాజనర్సు, గంధం కృష్ణ, మట్ట శంకర్, మెరుగు కుమార్, గోస్కి లింగయ్య, మహేందర్, శ్రీహరి, మంగ సంతు, ఆటో నర్సయ్యలతో పాటు తదితరులు ఉన్నారు.

# అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామగిరి ప్రభాతవార్త:

ఒకే చోట అలనాడు కలసి చదువుకున్న విద్యార్థులు మళ్ళీ ఆదివారం ఒకే చోట కలిసి మాట ముచ్చట నిర్వహించుకున్న వైనం ఇది. అలనాటి జ్ఞాపకాలు, అలనాటి ఉపాధ్యాయుల ముచ్చట్లు అలనాటి చేసినటువంటి పనులు ముచ్చట్లలో లీనమైన విద్యార్థులు. వివరాలకు వెళితే కమాన్‌పూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 199398 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుదీర్ఘకాలం తర్వాత తమ సహచర విద్యార్థులను కలుసుకున్న వారంతా ఒకరి యోగక్షేమాలు మరొకరు కనుక్కొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల విద్యాభ్యాసంలో తమ మధుర స్మృతులను మరో మారు నెమరు వేసుకున్నారు. ఆటపాటలు, సాంస్కృతి కార్యక్రమాలతో అన్ని మర్చిపోయి



సందడి చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతుగా చేయుతనివ్వడానికి తీర్మానించు కున్నారు. భవిష్యత్తులో మరోసారి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని ఆకాంక్షించారు. వీడలేమంటూ విడిపోమంటూ ఆత్మీయంగా వీడ్కోలు తీసుకున్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా వ్యాసరచన పోటీలు

మంథనిరూరల్ ప్రభాతవార్త:

మండల వనరుల కేంద్రం మంథని లో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ఎంఈఓ దాసరి లక్ష్మి ఆధ్వర్యంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతి విజేతగా జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ మంథని పాఠశాలకు చెందిన ఎస్ సాత్విక్ రాజ్, రెండవ బహుమతి విజేతగా జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ పాఠశాలకు చెందిన ఆదిత్య తేజ, మూడో బహుమతి విజేతగా జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ మంథని పాఠశాలకు చెందిన ఎన్ సాయి చరణ్, గెలుపొందారు. కాంపిటీషన్ నిర్వాహకులుగా సిహెచ్ పోశయ్య, శ్రీనివాస్, ఇన్విజిలేటర్ గా బోనాల రవీందర్ వ్యవహరించారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ దాసరి లక్ష్మీ బహుమతులను అందజేశారు.



# విద్యార్థులతో రాజకీయం చేయడం సరికాదు

**- యువజన కాంగ్రెస్ మంథని నియోజక వర్గ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్**

ముత్తారం, డిసెంబర్ 01, ప్రభాతవార్త.



విద్యార్థులతో రాజకీయాలు చేయడం సరైంది కాదని యువజన కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ముత్తారం మండలం లోని కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలను సందర్శించి, అనంతరం మాట్లాడారు. అధికారం కొల్పోయిన ప్రతిపక్ష పాత్ర పోషించాల్సింది పోయి దేవాలాయల్లాంటి విద్యాలయాలకు రాజకీయ రంగు పూయడం బిఆర్ఎస్ నేతల చేతగాని తనానికి నిదర్శనమన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ విద్యార్థులను పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు విద్యార్థుల పట్ల, గురుకులాల పట్ల కపట ప్రేమను చూపిస్తున్నారని, ఇది కేవలం వారి రాజకీయ ఉనికి చాటుకోవడం కోసమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, మంథని యూత్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఎరుకల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాధుల శ్రీకాంత, కమాన్‌పూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజకుమార్, నాయకులు అవినాష్, కిరణ్, ప్రశాంత్ తదితరులున్నారు.

# నిరుద్యోగ విజయోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి

**- మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్**

మంథనిరూరల్ ప్రభాతవార్త :



నాలుగో తేదీన జరిగే నిరుద్యోగ విజయోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. ఆదివారం మంథని క్యాంప్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ, ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంతిని సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు నూకల బానయ్య, కిసాన్ సెల్ టౌన్ అధ్యక్షుడు నరేడ్ల ఓదెలు, మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన పెద్దపల్లి జిల్లాలో జరిగే నిరుద్యోగ విజయోత్సవ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు గ్రామ గ్రామం నుండి అధిక సంఖ్యలో రైతులను మహిళలను తండోపతండాలుగా తరలించి సభను విజయవంతం చేయాలని అన్నారు.

# మంథని డిపోలో రెండో విడత వన భోజనాలు

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని బస్ డిపోలో రెండో విడత వనభోజనాల కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉద్యోగస్తులతో పాటు వారి భార్యలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వనభోజనాలతో పాటు వివిధ రకాల ఆటలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించినారు. పోటీల్లో గెలిచిన అభ్యర్థులకు డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్, బహుమతులు అందించారు.

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**- విజేతలకు బహుమతుల ప్రదానం**

**- ముత్తారం ఎంఇఓ ఓదెలు**

ముత్తారం, డిసెంబర్ 01, ప్రభాతవార్త.



ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి వ్యాస రచన పోటీలను ఆదివారం నిర్వహించారు. దరియా పూర్ మోడల్ స్కూల్, అడవీ శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్, ముత్తారం కెజిబివి విద్యార్థులకు పునరుత్పాదక శక్తి అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి విజేతగా టి.సహస్ర (కెజిబివి), రెండవ విజేతగా ఎన్.రాంచరణ్ (అడవీ శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్), మూడవ విజేతగా సిహెచ్.అభిజ్ఞ (దరియాపూర్ మోడల్ స్కూల్) గెలుపొందగా, విజేతలకు ఎంఇఓ ఓదెలు బహుమతులు అందజేశారు.

# చలో హైదరాబాద్ సింహ గర్జన సభకు తరలి వెళ్తున్న మాలలు

ఎండపల్లి ప్రభాతవార్త :



చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్,ఎంపీ గడ్డం వంశీ మాలల వ్యతిరేక పోరాట సమితి అదేశాల మేరకు జగిత్యాల జిల్లాఎండపల్లి మండలంలోని పలు గ్రామాల నుండి హైదరాబాద్ లో జరిగే మాలల సింహ గర్జన సభకు ఆయా గ్రామాల మాలలు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ఎస్సి మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని అరిక ట్టాలని సుప్రీం కోర్ట్ సమర్ధించిన విధానం ఎస్సి మాలలకు అన్యాయం జరుగుతుందని రాష్ట్రంలో మాలలు 30,లక్ష ల మంది వున్నారు అని ఈ సింహ గర్జన సభ రాజకీయ నాయకులకు, అధికారులకు, న్యాయ మూర్తులకు, మాలలకు జరిగే అన్యాయం తెలియ జేయాలనీ సుప్రీం కోర్టు వెంటనే ఉపసంహారించు కోవాలని దళితులల్లో చిచ్చు పెట్టవద్దని రాజ్యాంగం లో లేని విధంగా వర్గీకరణ చేపట్టవద్ద ని కొంతమంది రాజకీయ నాయకుల స్వార్థం కోసం దళితుల మధ్య చిచ్చు పెట్టి మాల వర్గానికి అన్యాయం చేస్తున్నారని. వెంటనే సుప్రీం కోర్టు ఉపసంహారించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు రెడ్డి మల్ల తిరుపతి గౌరీ ప్రభాకర్ కోడి గంగయ్య బండ్ర గంగాధర్ గంధం కిరణ్ మేకల లక్ష్మణ్ దేవి రవీందర్ దేవి అనిల్ కుమార్ భత్తుల శ్రీనివాస్ రెడ్డి మల్ల నవీన్ గంధం నరసయ్య రెడ్డి మల్ల రాజేష్ ఏనుగు గోపాల్ దేవి నరేష్ మేకల అనిల్ మన్నే జితేందర్ బెత్తపు రాజలింగు కేదం విజయ్ శ్రీనివాస్ గౌరీ చిరంజీవి నక్క యాదగిరి కోడి రాజు నక్క అనిల్ దేవి నర్సయ్య, ఆల్క లక్ష్మణ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు

## మాలల సింహగర్జనకు తరలిన నాయకులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఎస్సి వర్గీకరణను నిరసిస్తూ హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న మాలల సింహగర్జన సభకు గొల్లపల్లి మండలం నుండి మాల మహానాడు సంఘం సభ్యులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.వెళ్లిన వారిలో మాజీ ఎంపిపి నక్క శంకరయ్య,మాజీ సర్పంచ్ నల్ల శ్యాం, పొనగంటి రత్నం,జనుప సంజీవ్, భోజనపుశ్రీనివాస్, జనుప శ్రీనివాస్, బొడుగం గంగాధర్, జనుప అశోక్, జనుప తిరుపతి ,జనుప రమేష్ ,మ్యదరి రమేష్ ,జనుప వెంకటేష్, రజిత ,భక్కవ్వ తదితరులు ఉన్నారు

# నృసింహాలయాన్ని దర్శించుకోవడం అదృష్టం

**-ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్**

ధర్మపురి ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించు కోవడం అదృష్టంగా భావిస్తున్నానని ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్ అన్నారు. ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని ఆదివారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఈవో శ్రీనివాస్ స్వామి వారి శేషవస్త్రం తో పాటు చిత్రపటాన్ని అందించారు.దర్శనం అనంతరం సినీ హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ దేవాలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహిం



చడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండల విద్యా వనరుల కేంద్రంలో ఆదివారం పాఠశాల స్థాయి విద్యార్థులకు మండల విద్యాధికారి మాదాడి సులోచన పునరుత్పాదక శక్తి పునరుత్పాదక వనరులు అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థు లు ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొ న్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి నామాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన చైత్ర, రెండవ బహుమతి సుద్ద పెల్లి పాఠశాలకు చెందిన ఐశ్వర్య, తృతీయ బహుమతి నంచర్ల పాఠశాలకు చెందిన అమూల్యలు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సులోచన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే మంచి ప్రతిభ కనపరిస్తే ఉన్నత చదువుల్లో రాణిస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య, మల్లేశం, తిరుపతి, సుప్రియ, రమేష్, ఆంజనేయ ప్రసాద్, సిఆర్పి రాజమల్లు, విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అనంత దీపోత్సవ కార్యక్రమం

**-కార్యక్రమాన్ని ప్రారంభించి పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్**

ధర్మపురి ప్రభాతవార్త:



కార్తీకమాసం ముగింపు సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ రసింహస్వామి దేవస్థానం ఆధ్వ ర్యంలో ఆదివారం రాత్రి గోదావరి తీరాన నిర్వహించిన అనంత దీపోత్స వ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభిం చారు .అర్చకులు , అధికారులు, భక్తులు దేవాలయం నుండి సాయంత్రం వేళలో మంగళవాయి ద్యాలతో గోదావరి నది వరకు వెళ్లారు. గోదావరి ఒడ్డున మెట్లపై దీపాలను ఏర్పాటుచేసిన అనంతరం వేద పండితులు, అర్చకులు గోదావరి మాతాకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. తదుపరి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అనంత దీపోత్స వ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం భక్తులు దీపాలను వెలిగించారు . చివరగా గోదావరి నదికి హారతి కార్యక్రమాన్ని నిర్వహించి దీపాలను నదిలో వదిలిపెట్టారు. సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, సంగ నర్సింహులు, జక్కు రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి

**తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు. ఇల్లంతకుంట మండలం గాలి పెల్లిలోని బాలుర వసతి గృహం, ఇల్లంత కుంటలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్ ఆవరణ, పరిసరాలు, అనంతరం వసతి గదులు, కిచెన్, స్టోర్ రూంలో ఆహార పదార్థాలు, కూరగాయలు, పండ్లు పరిశీలించారు. అనంతరం ఆయా విద్యాలయాల్లో విద్యార్థులతో ఆకునూరి మురళి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. పోటీ పరీక్షలలో రాణించేలా విద్యార్థులను



తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు పేర్కొన్నారు. ఈ పర్యటనలో డీఈఓ రమేష్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్, అధికారులు, ఉపధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**ధర్మారంలో ఘటన ప్రభాత వార్త:**

కొనరావుపే ట రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం లో మోపెడు వాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందగా ఇద్దరికి గాయాలయ్యాయి. సిరిసిల్ల పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన షేక్ షహబాజ్ (22),నక్క ప్రశాంత్ అనే ఇద్దరు యువకులు బైక్ పై సిరిసిల్ల నుండి వీర్నపల్లికి వెళ్లి తిరిగి రాజీవ్నగర్ వస్తుండగా ధర్మారం దర్గా వద్ద గ్రామానికి చెందిన జవాజి మల్లయ్య అనే గీత కార్మికుడు రోజు మాదిరిగానే చెట్లను గీసేందుకు మోపెడ్ వాహనంపై వెళుతుండగా షేహబాజ్ అతివేగంతో అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి మోపెడు వాహనాన్ని వెనకాల ఢీకొట్టి పక్కనే ఉన్న టీ ఫైబర్ ఖని పై పడడంతో షహబాజ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై ప్రశాంత్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి తీవ్రంగా గాయపడ్డ వారిని అంబులెన్స్ లో సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కి తరలించారు. చికిత్స అందించే లోపే షహబాజ్ మృతి చెందాడు.దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తుల అరెస్టు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం మర్లపేట గ్రామ శివారులో నవంబర్ 30వ తేదిన గంజాయి అమ్ముతున్నారని సమాచారం మేరకు బోయినిపల్లి పోలీస్, సిసిఎస్ సిరిసిల్ల ఆధ్వర్యంలో రెక్కి నిర్వహించగా ముగ్గురు వ్యక్తులు 21 గ్రాముల గంజాయితో దొరికారు. ఆ వ్యక్తులను విచారించగా వారు సిరిసిల్లలో గుర్తు తెలియని వ్యక్తుల నుండి గంజాయి కొనుక్కొని గంగాధర చుట్టుపక్కల ఫ్యాక్టరీలలోని వ్యక్తులకు అమ్మడానికి వచ్చామని తెలిపారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకోని వారి వద్ద ఉన్న 21 గ్రాముల గంజాయిని పంచుల సమ క్షంలో సీజ్ చేసి పిఎస్ కు తీసుకువచ్చి ఆ ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిం చడం జరిగిందని మండల ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బోయినిపల్లి, ప్రభాత వార్త:

భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా సిఐటియు డిమాండ్ చేశారు. బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో పత్రిక సమావేశం సందర్భంగా మాట్లాడుతూ... లేబర్ వెల్ఫేర్ బోర్డ్ సైట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. పెండ్లి స్కీం, కాన్పు డబ్బులు 30వేలు నుంచి లక్ష రూపాయలకు పెంచాలని, అలాగే భవన నిర్మాణ కార్మికుడు సాధారణంగా చనిపోతే ఇచ్చే లక్ష 30వేల రూపాయలను ఐదు లక్షల రూపాయలకు పెంచాలని, యాక్సిడెంట్ లో చనిపోతే 6 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని అలాగే ఇండ్లు లేని కార్మికులకు ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ఆరోగ్య భద్రత కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు భవన నిర్మాణ సంఘం సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్, భవన నిర్మాణ అధ్యక్షులు మల్లేశం, బొడ్డు శంకర్, సుంకపాక దేవయ్య, దుమల రమేష్, సుంకపాక విక్రమ్, గజ్జెల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం మనిషి మనుగడకు దివ్య ఔషధం నడక

బుగ్గారం, ప్రభాతవార్త 1:

డిసెంబర్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్స వం సందర్భంగా ఆరోగ్యం మనిషి మనుగడకు నడక దివ్య ఔషధంగా ఉపయోగపడుతుందని ప్రజాకు తెలియజేయడానికి శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులు వినూత్న ప్రయత్నం చేశారు అందులో భాగంగా రెండు కిలోమీటర్ల వాకింగ్ లక్ష్యాన్ని చేరుకొని మానవహారం నిర్వహించారు ఆరోగ్యమే మహాభాగ్యం మొదలగు నినాదాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బుగ్గారం ఏ.ఎస్.ఐ బి.ప్రకాష్ కానిస్టేబుల్ జి. ప్రవీణ్ పచ్చ జెండాతో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్.నక్కరాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఎకరాకు సాగునీరందేలా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి

**- కోటి 53లక్షల మెట్రిక్ టన్నులతో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి**

**- 2800 కంటే తక్కువ ధరకు ప్రైవేట్‌లో అమ్మకుండా చర్యలు**

**- 4న పెద్దపల్లిలో లక్ష మందితో బహిరంగ సభ**

**- 10 నెలల్లో 50వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం**

**- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగునీరు అందే ప్రాజెక్ట్ చేపట్లాఇ**

**- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని నీటి పారుదల ప్రాజెక్ట్‌లు, సరఫరాల విభాగంపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందేవిధంగా పెండింగ్ ప్రాజెక్టలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్, ప్రొటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్‌తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగంపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ హెలిపాడ్ వద్దకు చేరుకున్న మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్పగుచ్ఛం అందజేసి, ఘన స్వాగతం పలికారు. ధాన్యం కొనుగోలుపై అధికారులు తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్.చౌహాన్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వాఆర వివరించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్ట్, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సుదీర్ఘంగా చర్చించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ ఎడ్డి మాట్లాడుతూ రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడుతున్నాయని అన్నారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అత్యధికంగా 153లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తికరంగా ఉందని అన్నారు. డిసెంబర్ 4న సిఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులు, ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100శాతం ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సన్నరకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలని అన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్‌లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. గతప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్లనిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50వేల ప్రభుత్వఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సన్న వడ్లకు 500 బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని అన్నారు. చిన్న కాళేశ్వర, ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లఓ్యానికి గురైందని, ఈ ప్రాజెక్ట్‌కు సబంధించి భూసేకరణ త్వరితగతిన చేపట్టాలని అధికారులకు సూచించారు. దేవాదుల ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వల్ల 2.4లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతోపాటు కొత్తగా మరో 15వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గౌరవెల్లి, గండేపల్లి ప్రాజెక్టలను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులు మలక్‌పేట రిజర్వాయర్ కాలువ, అప్పర్ మానేరు పనులు ప్రాధాన్యత అందించాలని కోరారు.

అనంతరం మంత్రుల బృందం సిఎం రేవంత్ రెడ్డి 4న పాల్గొనే యువశక్తి సభాస్థతిని పరిశీలించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణా రావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెల సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, పెద్దపల్లి దనపు కలెక్టర్‌లు డి.వేణు, జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులున్నారు.








## రాజన్న సేవలో సినీ హీరో శ్రీకాంత్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని సినీ హీరో శ్రీకాంత్, నటుడు చంద్రకాంత్, నిర్మాత విజయ్ ఆదివారం దర్శించుకున్నారు.



ముందుగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం చివరి ఆదివారం నేపథ్యంలో స్వామివారిని దర్శించుకున్నట్లు వారు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ఈ మాసం మొత్తం ఉపవాసం ఉన్నట్లు తెలిపారు. రాజన్నను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించగా, ఎఇఓ శ్రవణ్ లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట ఏఈఓ జి.అశోక్, ఆలయ పర్యవేక్షకులు వరి నరసయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ సాయి, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి ఆలయ సిబ్బంది ఉన్నారు.

## లక్ష మందితో 4న పెద్దపల్లి బహిరంగ సభ

**- ప్రైవేట్ రంగంలో వేల కోట్ల పెట్టుబడులతో యువతకు ఉపాధి**

**- రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్**

**- ముఖ్యమంత్రి సభాస్థలిని పరిశీలించి, ఏర్పాట్లపై సమావేశం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

లక్ష మందితో 4న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి సబ్ స్టేషన్ వద్ద యువశక్తి బహిరంగ సభను ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం పెద్దపల్లి మండలం రంగంపల్లి సబ్ స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి సభాస్థలి ప్రాంగణాన్ని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహా దారు హర్కార వేణుగోపాల్‌తో కలిసి పరిశీలించి, చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2023 ఎన్నికలలో తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని, డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, గత సంవత్సర కాలంలో తెలంగాణ రైతులు ఎస్సిలు, ఎస్టీలు, అణగారిన వర్గాలు, మహిళల మేలు కొరకు ప్రభుత్వం పని చేసిందని అన్నారు. యువతకు ఉపాధి వేగవంతంగా కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 10 నెలల కాలంలో 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. డిసెంబర్ 4న పెద్దపల్లి వేదికగా యువశక్తి కార్య క్రమం పేరుతో బహిరంగ సభ నిర్వహించి, గ్రూప్ 4 అభ్యర్థులు, ఇతర పరీక్షలలో ఎంపికై ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామని అన్నారు. ప్రభుత్వంలో పోలీసులు, టీచర్లు, ఇంజ నీర్ గ్రూప్ 1, గ్రూప్ 4 వదలవు అన్ని విభాగాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తు న్నామని, అదే కాకుండా ప్రైవేట్ సంస్థలలో యువత ఉపాధి పొందేలా అవ సరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్ యూనివర్శిటీ, టాస్క్ సెంటర్ వంటివి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం 2740 కోట్లు విడుదల చేసి మరో మూడు లక్షల రైతులకు రుణ మాఫీ పూర్తి చేసిందని, గత ప్రభుత్వం గ్రూప్ 1 నిర్వహించలేకపోయిందని, ప్రతిపక్షాలు అనేక ఆటంకాలు సృష్టించినప్పటికీ విజయవంతంగా పరీక్షలు నిర్వహించామని అన్నారు. డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి సభకు పెద్ద ఎత్తున రైతులు, యువత, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెల సత్పతి, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ జా, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్‌లు డి.వేణు, జె.అరుణశ్రీ తదితరులున్నారు.



## జగిత్యాలలో టు కె రన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో 2 రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరు కంటి రవికుమార్ గారు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు తద్వారా ఈనెల 7వ తారీకు నుంచి నిర్వహించే చీఫ్ మినిస్టర్ కప్ 2024 గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ గారు, పేట జిల్లా అధ్యక్షులు పడాల విశ్వప్రసాద్ గారు జిల్లా మరియు రాష్ట్ర స్థాయి క్రీడాకారులు విద్యార్థినీ విద్యార్థులు పీడీలు పిఈటిలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

### మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షుడుగా నాగేందర్

సారంగాపూర్ ప్రభాత వార్త :

మండలం లో ని రేచపల్లి గ్రామ మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షుడు గా బాస నాగేందర్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా బాస మల్లన్న కోశాధికారిగా లెక్కల శేఖర్ సహా కోశాధికారిగా జుట్టు రాజు లను ఎన్నుకున్నారు మున్నూరు కాపు యువజన సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## రివర్స్ మార్టిగేజ్..సీనియర్ సిటీజన్లకు వరం

జగిత్యాల టౌన్ డిసెంబర్ 1:

సీనియర్ సిటిజెన్లకు పోషణ, ఆర్థికావసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ కౌన్సెలింగ్ సమావేశ మందిరంలో ఖిరివర్స్ మార్టిగేజ్ ఖి అనే వయోవృద్ధుల పోషణ కోసం బ్యాంకు నుండి అప్పు పొందే విషయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వయో వృద్ధుల పోషణ రక్షణ సంక్షేమ చట్టం 2007నియమావళి 2011 మేరకు తల్లిదండ్రులను పట్టించుకోకుండా, వారిని సంరక్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి అయిన ట్రిబ్యునల్ అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ తల్లిదండ్రుల పేరిట ఉన్న ఆస్తిని, బ్యాంకు లో రివర్స్ మార్టిగేజ్ చేయించి ప్రయోజనాలు పొందేలా చేస్తారని హరి అశోక్ కుమార్ వివరించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,, కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు,నాయకులు సింగం భాస్కర్,యాకూబ్ హుస్సేన్, సతీష్ రాజ్ డివిజన్ల,మండలాల,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### వ్యాసరచన పోటీలు రచన నైపుణ్యాన్ని వెలికితీస్తాయి

బుగ్గారం 1డిసెంబర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో విద్యార్థులకు నిర్వహించే వ్యాస రచన పోటీలు వారిలో దాగి ఉన్న రచన నైపుణ్యాన్ని వెలికి తీస్తాయని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు రెనవేబుల్ ఎనర్జీ సోర్సెస్ (పునరుత్పాదక ఇంధన వనరులు) అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి 46 మంది బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి పురుషోత్తం, ఉపాధ్యాయులు నాగేందర్, విజయ యాదవ్, చంద్రశేఖర్, సాయి, పాల్గొన్నారు.

## సదాశయ ఫౌండేషన్‌కు మెమోంటో

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

వివిధ రకాల సామాజిక సేవలను అందిస్తున్న సంస్థలను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుర్తించి అవార్డులను అందజేసింది. అవయవ, శరీర, నేత్రదానాలపై కృషి చేస్తున్న సదాశయ ఫౌండేషన్‌కు ఆహ్వానం పంపగా, అవార్డు పంక్షన్‌లో పాల్గొన్న ఎస్.రాజకనకయ్య తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా మెమోంటో అందుకన్నారు. గవర్నర్ చేతుల మీదుగా మెమోంటో అందుకున్న రాజకనకయ్యను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ బీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణ రెడ్డి, సలహాదారులు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, ప్రతినిధులు చంద్రమౌళి, చందు, కవిత, అనంత రాములు, దేవి లక్ష్మీనర్సయ్య, అన్నపూర్ణ, చంద్రశేఖర్‌లు అభినందించారు.

## నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి3 జియం

రామగిరి ప్రభాతవార్త:

నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. నవంబర్ నెలలో ఆర్.జి3 ఏరియాకు నిర్దేశించిన 5.68 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.62 లక్షల టన్నులు అనగా 99 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 43.10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 40.25 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 93 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.44 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ నవంబర్ నెలలో ఓ.సి.పి 1 గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.54 లక్షల టన్నులు అనగా 78 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.08 లక్షల టన్నులు అనగా 128 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## సిద్ధమైన ముత్యాల పోచమ్మ గుడి

రామగిరి ప్రభాతవార్త:

కమాన్ పూర్ మండల కేంద్రంలో ముత్యాల పోచమ్మ గుడి కొలుపుకు సిద్ధమైంది. ఆదివరహస్వామి ఆలయానికి వెళ్లే దారిలో పోచమ్మ కుంట కట్టపై ఈ పోచమ్మ గుడిని ఏర్పాటు చేశారు. గతంలో మంథని ఎమ్మెల్యేగా మంత్రి శ్రీధర్ బాబు ఉన్న సమయంలో ఐదు లక్షల రూపాయలను ఈ గుడికి కేటాయించారు. దీంతో ఆ గుడి నిర్మాణంలో రాజయ్య ముఖ్య పాత్ర వహించారు. దీంతో ఐదు లక్షలతో గుడి గేటు మరియు స్లాబ్ గోడలు పూర్తయ్యాయి. ఈ నెలలో పోచమ్మ కొలుపు నకు సిద్ధమైంది. దీంతో పలు కుల బాంధవులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

## విధుల్లో చురుకుతనం చూపించాలి

### -ఎస్సై కొట్టే ప్రసాద్

రామగిరి ప్రభాతవార్త:

విధుల్లో చురుకుతనం చూపించాలని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకొని ఆదివారం రోజున కమాన్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన కానిస్టేబుళ్లు ముత్తె ప్రకాష్, కందుకూరి వంశీకృష్ణ ,జొన్న రాజేష్ కుమార్, నర్మెటి వినోద్, కల్లేపల్లి శ్రీనాథ్, షేర్ల సరిత, బంగారు సంగీత, ఎలుకపల్లి జాహ్నవి లు ఎస్సై కొట్టే ప్రసాద్ కు విధుల్లో జాయినింగ్ లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై అధికారుల సూచనలు సలహాలు తప్పకుండా పాటించాలని అన్నారు. క్రైమ్ జరిగిన చోట తప్పకుండా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై కలుపుగోలుగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రతిక్షణం అలర్ట్ గా ఉండాలని అన్నారు. వీటితోపాటు ఏఎస్ఐ ఖలీల్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ బాపన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఎస్ ఎల్ సి ప్రోగ్రాం

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఎస్ ఎల్ సి ( స్టూడెంట్ ఎల్ఈడి కాన్ఫరెన్స్ ) కార్యక్రమంను కృష్ణవేణి పాఠశాల వేదికగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల.తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల.శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృష్ణవేణి పాఠశాల ముందు వరసలో ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు చేసిన ఆక్టివిటీస్ కూడా చాలా బాగున్నాయని, వీటిని తయారుచేయడం లో ఉపాధ్యాయునిల పాత్ర ఎంతవుందో ,అంతకంటే విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర ఎక్కువ అని, ఇలాంటి కార్యక్రమం నకు ప్రతి పేరెంట్ సహకారం అందించాలని అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిల్లల తల్లిదండ్రుల నుంచి వారి అభిప్రాయాలను సేకరించగా, వారి నుండి మంచి అభిప్రాయాలు వెలుబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంకేతికత పై రైతులకు అవగాహన

రామగిరి ప్రభాతవార్త:

కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో బాగంగా ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం,రామగిరిఖిల్లా వారు గత మూడు రోజులుగా (నవంబర్ 28 నుండి 30వ తేదీ) మహబూబ్ నగర్ జిల్లా బూతుర్ లో జరిగిన రైతు పండుగలో పాల్గొన్నారు. ఈ మూడు రోజుల్లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. కిరణ్ పిల్లి,డా. టి. వినోద్ కుమార్ ఈ ఉత్సవాల్లో పాల్గొని రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను వివరించారు. ఇందులో బాగంగా కెవికె రామగిరిఖిల్లా వారు అందిస్తున్న సాంకేతికతను రైతులకు ప్రదర్శన కోసం పెట్టారు. వివిధ సాంకేతిక కరపత్రాలు రైతులకు అందించారు. మహిళా సాధికారతకు కేవీకే రామగిరిఖిల్లా వారు చేస్తున్న కృషిని మరియు శిక్షణ కార్యక్రమాలను రైతులకు చూపించారు. మహిళలకు ఆధాయం పెంపొందించడం కోసం కేవీకే అందించిన సోలార్ డ్రైయర్ మరియూ మగ్గం వర్క్, ఫ్రాబ్రిక్ డ్రైయింగ్,విలువ ఆధారిత పదార్థాలను తయారు చేసుకోవటం గురించి వివరించారు. కొంతకాలంగా రైతులు చూస్తున్న మిరపలో నల్ల తామర పురుగు, వేరుకుల్లు, టమాటాలో సూది పురుగు, కాయతోలుచు పురుగు, వివిధ పండ్ల తోటలలో పండు ఎద, వివిధ వ్యవసాయ పంటల సమస్యలకు నివారణా చర్యలను తెలియజేసారు. ఈ మూడు రోజుల రైతు పండుగలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మంత్రులు బట్టి విక్రమార్క,దామోధర రాజ నర్సింహా, ప్రభుత్వ సలహాధారు పోచారం శ్రీనివాస్, ఉద్యానవన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రాజి రెడ్డి,మరియు వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ జానయ్య మరియు అధిక సంఖ్యలో రైతులు కృషి విజ్ఞాన కేంద్రం స్టాల్ ను సందర్శించారు.

## సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ మృతి తీరనిలోటు

### -సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి భూమేశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ గుండె పోటుతో మరణించడం పార్టీకి, ప్రజా సంఘాలకు తీరనిలోటని జగిత్యాల జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు.బాల మల్లేష్ మృతికి భూమేశ్వర్ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి దశ నుండి యువజన నాయకుడిగా, సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి , ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి , జాతీయపార్టీ కౌన్సిల్ సభ్యుడుగా పనిచేసి ప్రజల్లో, పార్టీలో మంచి గుర్తింపు పొందారని గుర్తు చేసుకున్నారు. వారి హాట స్మరణం పార్టీకి తీరనిలోటని చెబుతూ మల్లేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీపీఐ మండల కన్వీనర్ శనిగరపు ప్రవీణ్, సీపీఐ మండల నాయకులు రాచర్ల సురేష్, బొమ్మెన పురుషోత్తం, సుంకే ప్రకాష్, దుడ్డేలా మల్లేష్, బరిగేలా సురేష్, మంతెన రాజు, మంతెన స్వామిలు మల్లేష్ మృతి పట్ల సంతాప0 తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్ పరామర్శ

బుగ్గారం ప్రభాతవార్త 1 డిసెంబర్ :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామానికి చెందిన చొప్పరి వెంకటేష్ అనే యువకుడికి ఇటీవల రోడ్డు ప్రమాదం జరుగగా తీవ్రమైన గాయాలు కావడంతో హైదరాబాద్ లో శాస్త్ర చికిత్స చేసుకొని వచ్చి జగిత్యాల లో హాస్పిటల్ లో అబ్జర్వేషన్ లో ఉన్న విషయం తెలుసుకున్న వేముల సుభాష్ హాస్పిటల్ కు వెళ్లిగా అదే సమయానికి తాజా మాజీ జెడ్పిటిసి బాధీనేని రాజేంధర్ పరమర్శించ ఆసుపత్రికి చేరుకున్నారు వెంకటేష్ కు వేముల సుభాష్ 5000.. రూపాయలు ఆర్థిక సహాయం చేయగా బాదినేని రాజేందర్ 5000.. రూపాయలు సహాయంగా అందజేశారు సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి ల దృశ్య ఏమైనా అవసరం పడ్డ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమం లో వెల్గొండ కాంగ్రెస్ నాయకులు రఘుపతి, రమేష్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదివారం తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.